## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:280 | మంగళవారం మే 13 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## విరాట్ కోహ్లీ.. లక్షల మందికి స్ఫూర్తి



రిటైర్మెంట్‌పై తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన

టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు.





హైదరాబాద్: టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**అద్భుత అధ్యాయం ముగిసింది: చంద్రబాబు**

టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలా మందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. విరాట్ కోహ్లీ దేశానికే గర్వకారణమని, అతడి తదుపరి ప్రయాణం.. విజయపథంలో సాగాలని ఆకాంక్షించారు.

**విరాట్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్ రెడ్డి**

భారత క్రికెట్ చరిత్రలో 'విరాట్ కోహ్లీ' ఒక గొప్ప పేరుగా నిలిచిపోతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అద్భుతమైన క్రీడా వారసత్వాన్ని కొనసాగించాడని ప్రశంసించారు. అనేక రికార్డులు సృష్టించి, అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలగుతున్నందున.. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## శ్రీవాణి దర్శన టికెట్లపై దుష్ప్రచారం సరికాదు: టీటీడీ



2లో

## రాకెట్‌లా దూసుకెళ్లిన సూచీలు.. మదుపర్ల సంపద 16 లక్షల కోట్లు పైకి

2లో



## హంద్రీనీవాపై బహిరంగ చర్చకు సిద్ధమా..?: వైకాపా నేతలకు కాలవ శ్రీనివాసులు సవాల్



2లో

## ఏపీ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల



2లో



మిగతాది 2లో

## నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## సాఫ్ట్ వేర్. లైఫ్ సైన్సెస్ రంగాలలో జిసిసి హబ్ గా హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి

సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

- కొత్తగా 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మరియు లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించబడ్డాయని ఆయన తెలియజేశారు.
- మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.
- రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన మరియు సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని ఆయన వివరించారు.
- ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి అందరి సహకారం ఆయన కోరారు.
- ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

మిగతాది 2లో






## ఆపరేషన్ సిందూర్..

### జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్న మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాత్రి 8గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు.

2లో



# సంపాదకీయం

## కాల్పుల విరమణ : నిన్నటి కథల నిజానిజాలు

భారత్–పాకిస్తాన్ మధ్య పరాకాష్టకు చేరిన సాయుధ ఘర్షణపై అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొదట ఈ విషయం ప్రకటించగా విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ధృవపర్చారు. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల విభాగం అధిపతులు మాట్లాడుకుని సంపూర్ణంగా, తక్షణమే దీన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటన వెలువడింది. అమెరికా హర్షించింది. అయితే తమ షరతుల మేరకే కాల్పుల విరమణ జరుగుతున్నట్టు భారత ప్రధాని మోడీ చెప్పారని ఆయనను కలిసిన ప్రతినిధులు వెల్లడించారు. ఇది ఏ మేరకు పూర్తిగా అమలవుతుందన్న దానిపైనా సందేహాలు కొనసాగుతున్నా ఒక కీలక ఘట్టం ముగిసినట్టుగా చెబుతున్నారు. మూడో దేశం ముచ్చటే లేదని మాట్లాడిన ఇండియా ఎందుకు అంగీకరించిందన్న దానిపైనా అనేక కథనాలు వస్తున్నాయి. ఏమైనా పహల్గాంలో టెర్రరిస్టుల ఘాతుక హత్యాకాండకు ప్రతిస్పందనగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేసిన దాడులు, దానికి ప్రతీకారంగా మళ్లీ పాక్ మన సరిహద్దుల్లో సాగించిన కాల్పుల్లో మరణాలు తీవ్ర పరిస్థితికి దారితీశాయి. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల సంఘపరివార్ అనుకూల శక్తులు, అంతర్జాతీయ సామ్రాజ్యవాద సమాచార మీడియా, సంచలనాల కథకులు వారి వారి పద్ధతుల్లో నడిపించిన ప్రచారాల తీరు అర్థమవుతుంది. సమయం సందర్భాలతో నిమిత్తం లేకుండా ఇలా జరగాలని, ఇలా జరగలేదని నిర్దేశించే యాంత్రికత, వివిధ శక్తుల పాత్ర, అంతర్జాతీయ ప్రభావం, ఆయుధ సంపత్తి గురించి కూడా అనేక అర్థసత్యాలు, అవాస్తవాలు తెలుస్తాయి.

1. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల కుట్ర చాలా తీవ్రమైంది, అమానుషత్వం నిండింది. జమ్ము కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొనకుండా, సామాన్య ప్రజా జీవితం పునరుద్ధరణ జరగకుండా అడ్డుకోవడం పాక్ ప్రేరిత శక్తుల మొదటి పథకం. దేశ ప్రజల మధ్య మతాలవారీగా చిచ్చు పెట్టడం ఎందుకు? గతంలోనూ ఉరి, బాల్కోట్ సైనిక కేంద్రాలపై ఉగ్రవాద దాడులు, దానికి ప్రతి చర్యలు జరక్కపోలేదు. కానీ ఇక్కడ పనిగట్టుకుని పథకం ప్రకారం నిరాయుధులైన నిస్సహాయ యాత్రికులను దుర్మార్గంగా కాల్చి చంపారు. దేశంపై జరిగిన ఈ దాడిని ఒక మతంపై దాడిగా పక్కదోవ పట్టించేందుకు వారు పాచిక వేశారు. ఈ టెర్రరిస్ట్ శక్తులకూ, వాని వెనకనున్న పాకిస్తాన్ సైనిక కూటమికి పాఠం చెప్పడం తప్పనిసరి. 1980లో ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రగతిశీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్రలు మొదలైనప్పటి నుంచి పాకిస్తాన్ రకరకాల ఇస్లామిక్ తీవ్రవాద శక్తులకు శిక్షణా కేంద్రంగా మారిపోయింది. ఎక్కడో ఒకచోట ఈ కుట్రలకు ప్రతి చర్య తప్పనిసరి. వారి పాత్ర నిర్ధారించే సాక్ష్యాధారాలు సేకరించటం అవసరమే అవుతుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని నిరూపించాలంటే సాక్ష్యాలు కావాల్సిందే.

**ప్రతిపక్షాల స్పష్టత**

2. పహల్గాం ఘాతుకం తర్వాత దేశంలోనే అన్ని రాజకీయ పార్టీలు టెర్రరిస్టు శక్తులపై తగు చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆ చర్య ఏ రూపంలో ఉండాలన్నది అధికారంలో ఉన్న వారు నిర్ణయిస్తారు తప్ప మిగిలిన వారికి అవకాశం ఉండదు. సామాన్య పౌరులకు హాని జరగకుండా చూడాలని కేంద్రానికి స్పష్టం చేశాయి. ఇప్పటివరకు తాము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశామని మాత్రమే మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఆపరేషన్ సిందూర పేరుతో 9 టెర్రరిస్టు స్థావరాలపై దాడి చేసి వచ్చాక కాశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల వర్షం కురిపించిన పాక్ సైన్యం అనేకమంది ప్రాణాలు బలిగొన్నందుకే మళ్లీ దాడి అవసరమైందని చెబుతున్నది. డ్రోన్ యుద్ధాలు, సరిహద్దు కాల్పులు వీటి చుట్టూనే ఘర్షణలు సాగుతున్నాయి.

3. గతంలో ఏకపక్షంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపి గొప్పగా ప్రచారం చేసుకున్న తీరుకూ ఇప్పుడు మెజారిటీ కోల్పోయిన ఒక ప్రభుత్వం అన్ని పార్టీలకు ఏదో ఒక రీతిలో సమాచారం ఇచ్చి అడుగులు వేయవలసిన పరిస్థితికీ తేడా కళ్ళ ముందు కనిపిస్తుంది. గతంలోని విమర్శల కారణంగానే కేంద్రం ఎంపిక చేసి మరీ సోఫియా ఖురేషిని, అడ్మిరల్ వ్యోమికను కూర్చోబెట్టవలసి వచ్చింది. ఇది పైపై ఎత్తుగడ అనే అభిప్రాయం తప్పు కాకపోయినా మార్పు మాత్రం గమనించ వలసిందే. మృతుడైన నౌకాదళ అధికారి భార్య హిమాన్షి నర్వాల్ మతపరమైన ద్వేషాలు వద్దని చెప్పడం, ఆమెపై ట్రోలింగ్ జరిగిందంటే దేశ ప్రజలలో లౌకికవాద, మత సామరస్య ప్రభావాలు గట్టిగానే పని చేస్తున్నాయని స్పష్టమవుతుంది. మతపరమైన శక్తులను ఖండించటం, ఎదుర్కోవటం ఎంత అవసరమో అకారణ మారణకాండతో కల్లోలం సృష్టించే టెర్రరిస్టు శక్తులను అడ్డుకోవటం కూడా అంత్తే ముఖ్యమని గ్రహించటం అవసరం.

**సైన్యంతోనే సమాధానమా?**

4. టెర్రరిజాన్ని ఒక దెబ్బతో అణచివేయాలంటే సైన్యానికి సర్వాధికారాలు దఖలు పరచాలనే ధోరణి కూడా సరైనది కాదు. సైనిక దళాలు పౌర ప్రభుత్వానికి లోబడి ఉండటం భారతదేశంలో రాజ్యాంగ వరవడి. ఇందుకు భిన్నంగా పాకిస్తాన్‌లో సైనిక కూటమి చెప్పు చేతల్లో నామకార్థపు ప్రభుత్వం నడుస్తుంటుంది. ఈ ఇద్దరినీ ఇస్లామిక్ చాందస శక్తులు ఆడిస్తుంటాయి. ఈ మొత్తం వ్యవస్థ సామ్రాజ్యవాద కూటమి చెప్పుచేతల్లో ఉంటుంది. ఇదంతా విష వలయం. గత ప్రభుత్వాలు మెత్తగా ఉంటే మోడీ మాత్రం చాలా శక్తివంతంగా పాకిస్తాన్‌ను తిప్పి కొడుతున్నారని వందిమాగధులు కీర్తిస్తుంటారు. మరోవైపున సైనిక దళాలతో సమీక్షిస్తూ ఎప్పుడు ఎక్కడ ఎలా ఏ చర్య తీసుకోవాలో వాటికే సర్వాధికారాలు ఇచ్చినట్టు అధికార సమాచారం విడుదలవుతుంది. కానీ అంతిమంగా ప్రభుత్వ నిర్ణయాలు, నిర్దేశాల ప్రకారమే సైన్యం వ్యవహరించాల్సి ఉంటుంది. పాకిస్తాన్ తరహాలో భారతదేశంలో సైన్యం పౌర ప్రభుత్వం సమతుల్యత దెబ్బ తినడానికి ఆస్కారం ఇవ్వకూడదు.

5. ఇక తీవ్రవాదానికి, దాన్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు సమాధానం చెప్పాలంటే ఇజ్రాయిల్ తరహాలో నిర్దాక్షిణ్యంగా దాడి చేయాలని కొంతమంది చెబుతుంటారు. మరీ దారుణంగా గాజాపై ఇజ్రాయిల్ మరణాంతక దురాక్రమణను నమూనాగా తీసుకోవాలనే అవగాహనా రాహిత్యం చూస్తున్నాం. ఇలా వాదించే వారిలో కొందరు విద్యార్థులు కూడా వున్నారు. ప్రజాస్వామ్యం, శాంతి, సహకారం వంటి కనీస విలువలు తెలిసిన వారెవరూ ఇలా మాట్లాడరు. ఇజ్రాయిల్‌తో ఇండియా 40 ఏళ్లకు పైగా ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోకపోవడానికి కారణం%ా%పాలస్తీనా ప్రజలపై, అరబిక్ భూభాగాలపై దాని దురాక్రమణ, యుద్ధాలు దురంతాలే. ఇండియా వాస్తవానికి అరబ్బులతో సన్నిహితంగా ఉంటూ ఇజ్రాయిల్‌ను దూరం పెట్టింది. అసలు గాజాపై ఇజ్రాయిల్ మారణకాండతో భారతదేశాన్ని పోల్చుకోవడమే అమానవీయం.

**అత్యుత్సాహంలో అసత్యాలు**

6. యుద్ధంలో ముందుగా బలయ్యేది సత్యమేనని నానుడి. దాడులు, సంఘర్షణల వార్తలను అత్యుత్సాహంతో ప్రసారం చేసే ఆర్ణబ్ గోస్వామి లాంటి దురభిమాన శక్తులను స్వయంగా రక్షణ శాఖ తగదని హెచ్చరించవలసి వచ్చింది. సైనిక దళాల కదలికలు వాంఛనీయం కాదని హెచ్చరించింది. అనేక మీడియాలు మరీ ముఖ్యంగా సోషల్ మీడియా సంస్థలు తామే యుద్ధ భూమిలో ఉన్నట్టుగా ఊహించుకుంటూ ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నాయి. నిజం చెప్పాలంటే ఇప్పటికి చూస్తున్నది పరిమితమైన ఘర్షణ మాత్రమే. నిజంగా జరిగిన లాభనష్టాలు నెమ్మదిగాకానీ బయటికి రావు. ఈ కథనాలన్నింటిని పూర్తిగా నమ్మేసి పూనకాలు తెచ్చుకోవడం అవసరరలేని పని.

బలూచిస్తాన్‌లో తిరుగుబాటు ఘటనలు నిజమైనా, అది విడిపోయినట్టుగానీ మొత్తం పాక్ కుప్పకూలిపోతున్నట్టుగానీ చిత్రించడం నిరాధారమే. భారత పాకిస్తాన్ లు ఇప్పుడు కాల్పుల విరమణకు అంగీకరించాయంటేనే వచ్చిన కథనాలు ఎంత అతిశయాలతో నడిచాయో అర్థమవుతుంది.

7. పదేపదే అణ్వస్త్ర ప్రయోగం ప్రస్తావనకు వస్తున్నది. పాకిస్తాన్ మంత్రి తాము అణ్వస్త్రాన్ని వినియోగించాల్సి వస్తుందని అన్నారు. మామూలుగానే అణు యుద్ధంలో విజేతలు ఉండరని చెప్తుంటారు. అట్లాంటిది విడిపోయిన ఇరుగుపొరుగు దేశాలుగా భారత్ పాకిస్తాన్ ఆ ఆలోచన చేయడం కూడా సాధ్యమయ్యేది కాదు. భారతదేశం ముందుగా తాను అణ్వస్త్ర ప్రయోగం చేయనని ప్రకటించింది (నో ఫస్ట్ యూజ్) కనుక అసలు అవకాశం లేదు. ఇక పాకిస్తాన్‌కు ఆర్థికంగా ఆసక్తి కూడా లేదు. అంతర్జాతీయ సమాజం కూడా అందుకు అంగీకరించదు. వాజ్‌పేయి హయాంలో 1998 మే 12, 13, 14 తేదీల మధ్య అణుబాంబు పరీక్ష జరిగితే మోడీ హయాంలో అది సాధారణ రాజకీయ చర్చగా మారడం యాదృచ్ఛికం కాదు.

విఫలతలూ చూసుకోవాలి

8. మోడీ గొప్పతనం గురించి చెప్పేవారు ఈ పరిస్థితి రావడానికి కారణమైన నిఘా వైఫల్యం గురించి విస్మరిస్తుంటారు. టెర్రరిస్టు ప్రమాదంపై చాలా సార్లు ప్రాథమిక సమాచారం అందించామని కూడా చెబుతున్నారు. కాశ్మీర్ ఇప్పుడు పూర్తిగా కేంద్రపాలిత ప్రాంతం. అమిత్ షా హోం మంత్రిగా తరచూ సందర్శిస్తూ ఉంటారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు అక్కడ రక్షణ చర్చల్లో ఎలాంటి పాత్ర ఉండదు. మరి సామర్థ్యం గురించి కేంద్రం మాట్లాడేటప్పుడు ఈ వైఫల్యాలను కూడా ఎత్తిచూపనవసరం లేదా? వైఫల్యాలకు కూడా కీలక నేతలు బాధ్యతలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేయాలి.

9. మోడీ హయాంలో భారతదేశం విశ్వగురువుగా అవతరించటం సంఘపరివారానికి ఇష్టమైన మాట. ట్రంప్ టారిఫ్ మోత మోగినా నోరెత్తలేనంత విధేయత ప్రదర్శించింది మోడీ సర్కార్. వాస్తవానికి చెప్పినట్టు తోకాడించే పాకిస్తాన్ లాంటి సైనిక ప్రాబల్య దేశాన్ని అమెరికా ఎన్నటికీ వదులుకోదు. సోవియట్ విచ్ఛిన్నం తర్వాత చైనా, ఇండియాల మధ్య పాకిస్తాన్ ఉనికి అమెరికాకు చాలా కీలకం. చైనాతో కూడా పాక్‌కు బలమైన సంబంధాలు ఉన్నప్పటికీ వాటిని అమెరికాతో పోల్చలేము. భారతదేశంలో చారిత్రకంగా సరిహద్దు వివాదం ఉన్నప్పటికీ ఈ రెండు దేశాలు బాధ్యత గల గొప్ప దేశాలుగా చాలా వేదికల్లో కలసి పనిచేస్తున్నాయి. కానీ బడా మీడియా చైనాను ప్రధాన శత్రువుగా చూపిస్తూ అమెరికాను వెనక్కు నెడుతూ ఉంటుంది. భారత వైమానిక దాడులపై 'ఇది చాలా సిగ్గుచేటు. వారు ఎప్పటి నుంచో పోట్లాడుకుంటున్నార'ని డోనాల్డ్ ట్రంప్ ఇండియా దాడి తర్వాత తొలి వ్యాఖ్యలు చేశారు. ఈ దాడి విచారకరం. వారు సాధారణ పరిస్థితి కోసం పని చేయాలని చైనా వ్యాఖ్యానించింది. ఇందులో ట్రంపు మాటలను మద్దతుగాను చైనా మాటలను వ్యతిరేకమైనవిగాను మన మీడియా చూపించింది. మోడీ నా మిత్రుడు అని ట్రంప్ అన్నాడని విపరీతమైన ప్రచారం జరిగింది. అదే వ్యక్తి రెండు దేశాలూ నాకు మిత్రులే అనేసరికి ఈ మీడియా చల్లగా జారుకుంది. పాక్ ప్రభుత్వానికి 100 కోట్ల బెయిలవుట్ మొత్తం రాకుండా చేయాలన్న మోడీ ఒత్తిడి కూడా పనిచేయలేదు. చివరకు కాల్పుల విరమణ ప్రకటన కూడా ట్రంప్ ద్వారానే ప్రపంచానికి తొలిగా తెలిసింది.

10. తమకు భిన్నంగా ఎవరు మాట్లాడినా దేశ వ్యతిరేక ముద్ర వేయడం దారుణమైన వాస్తవం. నదులు ఎవరూ పుట్టించినవి కాదు. ఆ నీరు ఎక్కడికి పోవాలో తేల్చవలసింది మనం కాదు అని నటి సమంత, మైనార్టీలపై దాడుల విషయంలో మనం గతంలోనే నింద మూటగట్టుకున్నామని ప్రకాష్‌రాజ్ అన్నందుకు కాషాయ మూక వారిపై విషం కక్కింది. పవన్ కల్యాణ్ అయితే సోషల్ మీడియాలో 'కుక్కలు' అంటూ వారిపై నోరు పారేసుకున్నారు. సెలబ్రెటీలు దేశాన్ని నడిపేవారు కాదని తక్కువ చేసి మాట్లాడారు. తప్పులు ఎలా ఉన్నా వ్యక్తులు భావ ప్రకటనతో ఏదైనా మాట్లాడటం నేరం ఎందుకు అవుతుందో పవన్ వంటి వారే చెప్పాలి. విమర్శలను కూడా స్వీకరిస్తేనే దేశానికి మేలు జరుగుతుంది.

## ఆర్టీఐ కమిషనర్లను నియమించిన తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్: సమాచార హక్కుచట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఆర్టీఐ కమిషనర్లుగా పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## శ్రీవాణి దర్శన టికెట్లపై దుష్ప్రచారం సరికాదు: టీటీడీ

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇస్తోన్న శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిపోయాయంటూ సోషల్‌మీడియాలో కొందరు చేస్తోన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. వాస్తవానికి ఆన్‌లైన్‌లో 500 టికెట్లు, తిరుపతి ఎయిర్‌పోర్టులో 200 టికెట్లు అందుబాటులో ఉండగా.. ఎప్పటికప్పుడు భక్తులు వాటిని బుక్ చేసుకుంటున్నారని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

"ఏ రోజు కూడా ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిన సందర్భం లేదు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ప్రతి రోజు 800 టికెట్లను భక్తులకు ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తున్నాం. గత కొన్ని రోజుల్లో ఆఫ్‌లైన్‌లో పదుల సంఖ్యలో తగ్గాయే కానీ, వందల సంఖ్యలో టికెట్లు మిగిలిపోయాయని కొందరు సోషల్‌మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అది పూర్తిగా అవాస్తవం. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం తగదు"అని తితిదే పేర్కొంది.

## హంద్రీనీవాపై బహిరంగ చర్చకు సిద్ధమా..?: వైకాపా నేతలకు కాలవ శ్రీనివాసులు సవాల్

మొదటి పేజీ తరువాయి

రాయదుర్గం: హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత ఉన్నఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు.

"ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న వైకాపా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిలు వారి పాలనలో ఏం చేశారో చెప్పగలరా? 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి మేం సిద్ధం. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వనాశనం చేసిన వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకున్నాయి.

రాయలసీమ దత్తపుత్రుడు దివంగత ఎన్టీఆర్ ఆలోచన నుంచే హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయి. రాయలసీమకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆయన చేసిన కృషితోనే ఆ రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216 కి.మీ వరకున్న కాలువ ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారు. ఇటీవల ఉరవకొండ పర్యటనలోనే సీఎం జులై 10నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగు నీరు అందుతుంది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతోపాటు బీటీపీకి కృష్ణా జలాల తరలింపుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది"అని శ్రీనివాసులు తెలిపారు.

## ఏపీ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి విద్యార్థుల హాల్‌టికెట్లు bse.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ వివరాలను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే, మన మిత్ర ద్వారా వాట్సప్‌లోనూ హాల్‌టికెట్లు పొందొచ్చని అధికారులు సూచించారు.

## సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏఐ–రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మంగళగిరి: వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తాం" అని తెలిపారు

## ఆపరేషన్ సిందూర్..

### జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్న మోదీ

మొదటి పేజీ తరువాయి

భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. పాక్‌స్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్', ఇరుదేశాలు చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ప్రధాని మొదటిసారిగా సోమవారం రాత్రి 8గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. పహల్గాంలో ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, పాక్‌తో కాల్పుల విరమణకు అంగీకారం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రధాని ప్రసంగం పట్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.


పహల్గాంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26మంది మృతిచెందిన ఘటన యావత్ ప్రపంచాన్ని కలచివేసిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'తో పేరిట భారత సైన్యం పీవోకేలోని ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయగా.. 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత మే 8, 9, 10 తేదీల్లో పాకిస్థాన్.. భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌లు, క్షిపణి దాడులకు విఫలయత్నం చేయగా.. దాయాది కుట్రలను భారత సైన్యం వీరోచితంగా తిప్పికొట్టింది. ఈ క్రమంలో 35 నుంచి 40మంది పాక్ సైనికుల్ని మట్టుబెట్టింది.

ఈ క్రమంలో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. యుద్ధ వాతావరణం నెలకొనడంతో అమెరికా సహా పలు దేశాలు భారత్– పాక్ నడుమ మధ్యవర్తిత్వానికి ప్రయత్నించాయి. ఇందులో భాగంగా సరిహద్దుల్లో కాల్పుల నిలిపివేతకు ఇరు దేశాలూ అంగీకరించడంతో భారత్–పాకిస్థాన్‌ల మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది. ఈ ఒప్పందం, అనంతర పరిస్థితిపై ఇరుదేశాల మధ్య సోమవారం మధ్యాహ్నమే 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో)ల మధ్య కీలక చర్చలు జరగనున్నాయి. తాజాగా 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైనట్లు రక్షణశాఖ అధికారులు ప్రకటించిన వేళ మోదీ ప్రసంగం ప్రకటన వెలువడటం గమనార్హం.

## రాకెట్‌లా దూసుకెళ్లిన సూచీలు.. మదుపర్ల సంపద 16 లక్షల కోట్లు పైకి

మొదటి పేజీ తరువాయి

ముంబయి: భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. అమెరికా– చైనా వాణిజ్య చర్చలు, రష్యా–ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలు ఇందుకు తోడయ్యాయి. దీంతో మన సూచీలు ఆకాశమే హద్దుగా పైకెగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3 వేలకు పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. 2024 డిసెంబర్ 16 తర్వాత బెంచ్ మార్క్ సూచీలు ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.16 లక్షల కోట్ల మేర పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది.



### టారిఫ్ వార్‌కు బ్రేక్.. 90 రోజుల వాయిదాకు అమెరికా, చైనా ఓకే

భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ సెన్సెక్స్ ఆరంభంలోనే 80,803.80 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,454.47) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే దూకుడు కొనసాగించింది. ఇంట్రాడేలో 3 వేల పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2975.43 పాయింట్ల లాభంతో 82,429.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 916.70 పాయింట్ల లాభంతో 24,924.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువగా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65 డాలర్లు, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఏకంగా 6.70 శాతం మేర లాభపడింది. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు కూడా 4 శాతం మేర రాణించాయి.

మార్కెట్ల ర్యాలీకి కారణాలివే..

భారత్–పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గడం మదుపర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది.

ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా–చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయి. ఇరు దేశాలు తమ తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. 90 రోజుల పాటు ఇవి అమల్లో ఉంటాయి.

భౌగోళిక అనిశ్చితులు సద్దుమణిగిన నేపథ్యంలో రియల్టీ, మెటల్, ఆటో షేర్లు రాణించాయి. మన మార్కెట్లు భారీగా పెరగడంలో ఇవి దోహదపడ్డాయి.

భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ కూడా విదేశీ సంస్థాగత మదుపర్ల కొనుగోళ్లు మన ఈక్విటీ మార్కెట్‌లో కొనసాగాయి. ఇవి పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి.

# రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిద్దాం

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.12) జనసముద్రం న్యూస్ చౌటుప్పల్:- అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కేవరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్ పిలుపునిచ్చారు.సోమవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు.అనంతరం సంఘం ఆధ్వర్యంలో " భూమి ఉపాధిహామీ - పాలకుల వైఖరి " పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగాయని ఆ పోరాటాలలో కామ్రేడు రొడ్డ అంజయ్య కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు.ఆనాడు భూస్వాముల నుండి భూములు గుంజి పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు.నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల పేరుతో,వెంచర్ల పేరుతో,వ్యవసాయ క్షేత్రాల పేరుతో,తోటల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని విమర్శించారు.పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగపడవలసిన భూములను వందల ఎకరాలు పడవ పెడుతున్నారని అన్నారు.ఎప్పటికైనా ఆ భూములను సాగులోకి తేపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని





హెచ్చరించారు.ఆనాడు మార్క్స్ పేదలందరికీ భూములు పంపిణీ జరగాలని చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీషేధము ఎత్తివేసే విధంగా, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు వచ్చే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని జహంగీర్ పిలుపునిచ్చారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై కూలీ,భూమి,ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు.అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు.కొత్త కొత్త జీవోలు తెచ్చి 100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలీ 600 ఇచ్చి,పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి,ప్రమాద బీమా సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరి కిష్టయ్య,ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్ పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ,జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి,మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు,సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి,పల్లెర్ల అంజయ్య,కుకుట్ల చొక్కా కుమారి,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,నాయకులు చీరిక సంజీవరెడ్డి,తడక మోహన్,చింతల సుదర్శన్,బోయ యాదయ్య,కొండే శ్రీశైలం,కందాల రవిందర్ రెడ్డి,అంతటి అశోక్,పొట్ట శ్రీను,జక్కిడి రమణారెడ్డి,తిగుల్ల శ్రీనివాస్,మీసాల శ్రీను,ఆదిముల నందీశ్వర్,మానే సాలయ్య,ఎర్ర శ్రీకాంత్,కాసం వెంకటేష్,రొడ్డ బగత్,రొడ్డ రాములమ్మ,కొంతం శ్రీనివాస్ రెడ్డి,యాట బాలరాజు,యాట ముత్యాలు,ఈ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అభినందించిన నాగుర్ల వెంకన్న..



జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మే12, ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ వారి కుమార్తె హింగే లక్కీకి ఇటీవల ప్రకటించినటువంటి ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 543 మార్కులు వచ్చినందుకు ఆదివారం రోజున తెలంగాణ రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసంలో లక్కీ కి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి, నాయకులు రామారావు, జూపాక భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మిత్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బరిదుల రాజిరెడ్డి..



జనసముద్రం న్యూస్ మే 12 ఎల్కతుర్తి ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో రైతు మిత్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా బరిదుల రాజిరెడ్డినీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన రైతు మిత్ర సిల్వర్ జూబ్లీ మహాసభ ఎన్నికలలో ముచ్చటగా మూడవసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై రాజిరెడ్డి హ్యాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులందరూ సహకార సమితి నుండి తమ అవసరాలకు అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించి సమితి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. తమ గెలుపుకు సహకరించిన సభ్యులందరికీఈ సందర్భంగా రాజిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కవంపల్లి మురళి పాలకవర్గ సభ్యులు మంకని చేరాలు, కడారి అనిల్ కడారి సుధాకర్ కడారి లక్ష్మణ్ సాతురి కుమారస్వామి సాతూరి శ్రీకాంత్ గొర్రె కుమారస్వామి చిట్యాల రవి, సమితి గనుకులు గొర్రె అశోక్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా మాత కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఆహ్వానించిన అంబాజీపేట గౌడ సంఘం



జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే12 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రేణుక మాత ఆలయంలో ఈనెల 16, 17, 18, 19, 20 తేదీలో జరిగే రేణుక మాత సిద్ధయోగానికి, రేణుక మాత జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి మెదక్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు తాజా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని ఆహ్వానించిన అంబాజీపేట గౌడ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, సంగమేశ్వర పంతులు, గౌడ సంఘం నాయకులు సుంకర చంద్ర గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, కోడూరి రాజా గౌడ్, సుంకరి ఏళ్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## చొప్పదండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన ముద్దం తిరుపతి గౌడ్



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి మండల కేంద్రములో జరుగుతున్న చొప్పదండి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా చొప్పదండి పట్టణంలోని 12 వ వార్డు ఆటగాళ్లకు స్పోర్ట్స్ టీషర్ట్స్ లను పంపిణీ చేసిన చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ గంగయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ చీకటి కుమారస్వామి, కొట్టే చంద్రయ్య , సోషల్ మీడియా ఇంచార్జి సంబోజి సునీల్, బొడిగె వెంకన్న, బొడిగే తిరుపతి, కళ్యాణపు శ్రీనివాస్, మంద నర్సయ్య, 12వ వార్డు క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు

## ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు హఠాన్మరణం

● సంతాపం తెలియజేసిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 12 ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హఠాన్మరణం చెందారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. సోమవారం ఉదయం లక్నోలోని ఆయన నివాసంలో కన్నుమూశారు. ఆయన వయసు 82 సంవత్సరాలు. విక్రమ్ రావు తెలుగు వారు. చాలా కాలంగా ఢిల్లీ, లక్నోల్లో వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్ గా పనిచేసిన ఆయన ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో స్థిరపడ్డారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఆయన దాదాపు నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పని చేసిన ఆయన దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. 1984 నుంచి ఆరు సార్లు ఐఎఫ్ డబ్ల్యూజే కు అధ్యక్షుడుగా ఉన్నారు. ప్రస్తుతం ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడుగా కొనసాగుతున్న విక్రమ్ రావు సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై అనేక రచనలు చేశారు. నలభై ఏళ్లలో దాదాపు 200లకు పైగా పుస్తకాలు రాశారు. విక్రమ్ రావు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తుంది. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధంగా పని చేస్తుందని, విక్రమ్ రావుతో తమకు ఇరవై ఏండ్లకు పైగా అనుబంధం ఉందని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు తెలిపారు. విక్రమ్ రావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని వారు పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 12 మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర ఫంక్షన్ హాల్ నందు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ నియోజకవర్గం పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అబ్జర్వర్ పొట్లం నాగేశ్వరరావు, రవళి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు.నాయకులైనా,కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో,కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా, నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రేస్ పట్టణాధ్యక్షుని బరిలో శంతన్ రామరాజు

● జిల్లా పరిశీలకులు రవళి రెడ్డికి దరఖాస్తు ఫారం అందజేత.



మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 12 మహబూబాబాద్.కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యాలయం మహబూబాబాద్ పట్టణాధ్యక్షులుగా శంతన్ రామరాజు దరఖాస్తు చేశాడు. పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జిల్లా పరిశీలకులు కుంచనపు రవళి రెడ్డి దరఖాస్తులు తీసుకున్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గ్రామ స్తాయినుండి పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నాడు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న నాలాంటి నిఖార్సయిన పార్టీ నాయకులకు ఈ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం రావడం పట్ల హర్షం వెలిబుచ్చాడు. పార్టీకి నాయకత్వం వహించే అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని పార్టీ పటిష్ఠతకు, అభివృద్ధికి పాటు పడతానన్నాడు. ఎమ్మెల్యే మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డిల నాయకత్వంలో పార్టీలో కొనసాగుతూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నానని అన్నాడు. పార్టీ గురించి, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించానని అన్నాడు. క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ సైనికునిగా గత మూడు దశాబ్దాలుగా ఎంతో సేవ చేశానన్నాడు. ఏఐసిసి, పీసీసీ, డిసిసి ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశానన్నాడు. ఏదేమైనా నాకు పట్టణాధ్యక్షులుగా అవకాశం ఇస్తే పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నాడు.

## బీరప్ప జాతరకు హాజరైన మెదక్ ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే12 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న శంకరంపేట ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాన సత్యనారాయణ తాజా మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి, జీవన్, ధర్పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా బిల్లుల జాడలేదు..

- ఇంకా ఎంతకాలం ఆగాలి
- సూటిగా ప్రశ్నిస్తున్న మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు

**జనసముద్రం న్యూస్, కోహెడ మే 12: (కోహెడ ప్రసాదరావు )**



ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో పనులు పూర్తి చేసి, ఏండ్లు గడుస్తున్న బిల్లులు రావడం లేదని మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఆవేదన చెందుతున్నారు. బిల్లుల కోసం ఇంకెంతకాలము పడిగాపులు కాయాలని వారు ప్రశ్నిస్తున్నారు.పనులకోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక మాజీ ప్రజాప్రతినిధుల కుటుంబాలు బజారున పడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన చెందారు.సిసిరోడ్డు పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేసేందుకు ప్రభుత్వంకు కనికరం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు మార్చి టూ మార్చి రెండు పర్యాయాలు అయిపోయిన చెక్ పాస్ రావటం లేదని, అలాంటి పక్షంలో బ్యాంక్ నిబంధనల ప్రకారం చెక్ బౌన్స్ ప్రభుత్వానికి వర్తించదా అని వారు ప్రశ్నించారు.సర్పంచ్, ఎంపీటీసీలు లు చేసిన పనుల బిల్లులను సత్వరమే విడుదల చేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఇందులో రాష్ట్ర మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కోహెడ తాజమాజి ఎంపీటీసీ ఖమ్మం సరూప,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మంవేంకటేశం సర్పంచ్ ఎంపీటీసీ లతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు అలాగే జిల్లా కలెక్టర్ వినతి పత్రం సోమవారం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు విలేకరులతో ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ, మండల పరిషత్ నిధుల నుండి కోహెడ ప్రాదేశిక పరిధిలో పరిధిలోని వేంకటేశ్వరపల్లి గ్రామానికి 2.లక్షల సిసిరోడ్డు కోహెడకు 1.50.లక్షల సిసిరోడ్డు మంజూరు అయితే 2023 ఏప్రిల్ లో రెండు గ్రామాల్లో సిసిరోడ్డు పోసి ఎంబి రికార్డు చేసి మండల పరిషత్ లో అప్పగిస్తే కోహెడ లో చేసిన సిసిరోడ్డు కు సంబంధించిన చెక్ 19-09-2023 ఇచ్చారని వివరించారు. ఎస్టీఓ ఆఫీస్ లో వేస్తే 2024 మార్చి కి చెల్లదని, 11-06-2024 మరో చెక్ ఇచ్చారని వివరించారు. 2025 మార్చి కి మళ్ళీ చెల్లకుండా పోయిందని ఆవేదన చెందారు. నేటికి కోహెడ లో చేసిన సిసిరోడ్డు డబ్బులకు మళ్ళీ అతిగతి లేదని,వేంకటేశ్వరపల్లి లో చేసిన 2.లక్షల సిసిరోడ్డు చెక్ కోసం నేటివరకు వేచి చూస్తున్నా, నిధులు లేవనే సాకుతో ముగ్గురు ఎంపిడిఓ లు మారిన నేటికి చెక్ ఇవ్వకుండా ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు. కోహెడకు 1.50 లక్షల సిసిరోడ్ల పనులకు చెక్ ఇచ్చిన డబ్బులు రాలేద ని, వేంకటేశ్వరపల్లి 2.లక్షల సిసిరోడ్డు ఇంతవరకు చెక్ ఇవ్వకుండా, దానికి జవాబుదారీతనం లేని అధికారులు కోహెడలో ఉన్న పరిస్థితి నెలకొందని, చేసిన పనులకు తక్షణమే డబ్బులు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## దేశాయిపేటలో నూతనంగా వెలసిన శివలింగం



- దర్శించుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి మండలంలోని దేశాయిపేటలో నూతనంగా వెలసిన శివలింగాన్ని సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ మాట్లాడుతూ శివలింగాన్ని దర్శించుకోవడం, చాలా సంతోషంగా ఉందని తను సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో వెలసిన గుడి డెవలప్ కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి మాజీ సర్పంచ్ గుంట రవి మార్కెట్ డైరెక్టర్ పెరుమండ్లరవి మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి కనకం జక్కయ్య కాశిపాక గంగస్వామి శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## భారత్ పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో అలుపు పెరగని పోరాటం..



- స్వరాజ సూక్త సహిత సామూహిక యజ్ఞం... బిజెపి పార్టీ నాయకులు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణంలోని వన ప్రస్థానంలో మాజీ డిఎస్పి నలిని ఆధ్వర్యంలో సూక్త సహిత సామూహిక యజ్ఞం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా , యజ్ఞం భారత్ పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో అలుపు పెరగని పోరాటం చేస్తున్న వివిధ దళాలకు ఈ యుద్ధానికి నాయకత్వం వహిస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి విజయ ప్రాప్తి కోరుతూ స్వరాజ్య సూక్త సాహిత్య సామూహిక యజ్ఞాన్ని ప్రారంభించామని తెలియజేశారు అదేవిధంగా దేశ ప్రధాని చెప్పినట్టుగానే పి ఓ కే ని భారత్ కి అప్పగించాలని అదేవిధంగా ఉగ్రవాదులు అంతం చేయాలని లక్ష్యంగా కంకణం కట్టుకున్న నరేంద్ర మోడీకి మన వంతు సహాయం ఉండాలని ప్రతి ఒక్కరూ దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , జిల్లా నాయకులు గూడూరు సర్వోత్తమ్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా దొనకొండ సత్యనారాయణ , కొంగరి లక్ష్మణ్ , జిల్లా కార్యదర్శి శ్రీమతి వైజయంతి ,మహమూద్, కొల్లోజు సతీష్, ఆశ్రమ నిర్వాహకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తాళ్లకుంట బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అంజనీ స్కూల్ చైర్మన్ సామల సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.12) జనసముద్రం న్యూస్**





పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో నెలకొన్న శ్రీ తాళ్లకుంట బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సామల సందీప్ రెడ్డి టీం సభ్యులు కందుల సత్యనారాయణ ముదిరాజ్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ మేరకు సందీప్ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి కృప పోచారం మున్సిపల్ ప్రజల అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ భాగ్యలక్ష్మి, సామల యాదిరెడ్డి దంపతులు,సందీప్ రెడ్డి దంపతులు,నాయకులు సామల బుచ్చిరెడ్డి,ఆలయ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్,ఆలయ ధర్మకర్తలు మేడగోని ఆంజనేయులు, ఉదారి వెంకటేష్, కాంతి లావణ్య,బండారి సుధాకర్, ఆలయ అర్చకులు యాదవల్లి వినయ్ శర్మ,మాజీ చైర్మన్ ఉదారి వేణుగోపాల్,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ నీరుడు గీత శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ రామారావు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు.కళ్యాణంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఆలయ ప్రాంగణమంతా గోవిందా నామస్మరణలతో మారుమ్రోగింది.

## ఆర్మీ సైనికులకు లక్షరూపాయలు అందజేసిన బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి.ఘనంగా సన్మానం..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

ఆర్మీ సైనికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి లక్ష రూపాయలు సహాయం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు గారి సమక్షంలో అందజేశారు.చిన్నప్పటి నుండి తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న లక్ష రూపాయలు తన తల్లి బీర్ల అనిత గారితో కలసి సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.దీంతో కలెక్టర్ కార్యాలయం లో ఉన్న అధికారులు, అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్న తనంలోనే ఇంతటి సేవ గుణం బీర్ల శివమణి కి ఉండటం తో కలెక్టర్ హనుమంత రావు శాలువా కప్పి అభినందలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ తాళ్లకుంట బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.12) జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో నెలకొన్న శ్రీ తాళ్లకుంట బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సుధీర్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి,పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే రాజేష్,పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి,ఘట్కేసర్ మండల రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,గోపు బాలరాజు యాదవ్,కందుల కుమార్ ముదిరాజ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి అర్చకులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ మేరకు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ స్వామివారి కృప నియోజకవర్గం ప్రజల అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్,ఆలయ ధర్మకర్తలు మేడగోని ఆంజనేయులు,ఉదారి వెంకటేష్,కాంతి లావణ్య,బండారి సుధాకర్,ఆలయ అర్చకులు యాదవల్లి వినయ్ శర్మ,మాజీ చైర్మన్ ఉదారి వేణుగోపాల్,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ నీరుడు గీత శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ రామారావు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం అన్నదాత నీరుడి లక్ష్మి నర్సింహా కీర్తి శేషులు అంజమ్మ జ్ఞాపకార్థం మల్లేశా మనుమడు శరత్ వారిచే ఏర్పాటు చేశారు.కళ్యాణంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది.

## ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ : ఎమ్మెల్యే రోహిత్ రావు



**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే12 మెదక్ జిల్లా**

ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని సోమవారం 17మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జీవన్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న విప్ బీర్ల ఎల్లయ్య..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల పవిత్ర పుణ్య క్షేత్రం వేంకటగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలన్న మరియు శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న గార్లతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్, వెంక రెడ్డి ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంప్రదాయ పంచ కట్టు వేడుక

**జనసముద్రం న్యూస్, కోహెడ మే 12 : (కోహెడ ప్రసాదరావు )**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో చి. చాణుక్య సంప్రదాయ పంచ కట్టు వేడుక ఆదివారం గా జరిగింది. కోహెడకు చెందిన నేదునూరి అంజలి వెంకట్ ఖమ్మం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు. స్వగ్రామం కోహెడలో స్వగృహంలో వీరి కుమారుడు చి. చాణుక్య కు సంప్రదాయ పంచ కట్టు వేడుక నిర్వహించారు, అలాగే కూతురు చి. చిన్మయి కి సంప్రదాయ చీరకట్టు వేడుక కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సంప్రదాయంలో భాగంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా సిఐ నేదునూరి అంజలి వెంకట్ వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రేయోభిలాషులు బంధువులు కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## చదువుతోపాటు యువతకు అటలు కూడా ఉపయోగపడతాయి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ మే 12**

మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫెల్ కాలని గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ క్రికెట్, సెటిల్ గేమ్స్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు ఆటలతో శారీరక దృఢత్వం ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కార్యక్రమంలో సత్యనారాయణ, కిషోర్,కృష్ణ, ఓమ్ రాజ్, చంద్రకాంత్,జగన్మోహన్, పెద్ది రాజు,ఆనంద్, సంధ్యా, వాణి,చంద్రకళ,సోమయ్య, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన పల్నాడుకు జీవం పోయండి..!





- ఏడాదికావస్తున్న సమస్యలు సజీవంగానే ఉన్నాయి..!
- గత ప్రభుత్వ అవినీతి అభివృద్ధికి సవాళ్లు..!
- ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మే12, మాచర్ల**
వెనుకబడిన పల్నాడుకు జీవం పోయాలంటే అధికారుల పాత్ర కీలకమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వివిఎన్ గార్డెన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గాల్లోని ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి వారి సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల సమన్వయంతోనే ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చునని పేర్కొన్నారు.

**రెవిన్యూ, పోలీసులు నిర్లక్ష్యం వీడాలి .!**
మాచర్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయంలో రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై, ప్రభుత్వ, ప్రైవేటు భూములను కాజేశారని ఎమ్మెల్యే జూలకంటి ఆరోపించారు. అధికారుల అవినీతికి ఎందరో భూ యజమానులు రోడ్డున పడ్డారని వాపోయ్యారు. అక్రమార్కులు ఆన్ లైన్ పేర్లు మార్పు చేసి.., భూ యజమానుల ప్రమేయం లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొందారన్నారు. పోలీసుల కూడా కొన్ని కీలక కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ట్రాన్స్ ఫార్మర్లును దొంగలిస్తే.., ఇంతవరకు వాటిని రికవరీ చేయడంలో అలసత్వం వహిస్తున్నారని చెప్పారు. అలానే మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు భూములు, స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని చెప్పుకొచ్చారు. వాటిపై దృష్టిసారిస్తే చాలా మేరకు ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన అధికారులను ఉద్దేశించి ప్రస్తావించారు.

**సమస్యలన్నీ సజీవంగానే ఉన్నాయి.. నిధులివ్వండి ..!**
నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో భూ అక్రమణలు, నకిలీ భూ పత్రాలతో రుణాలు, నివేశ స్థలాలు -ఇళ్ల కబ్జాలు వంటివి పెద్దఎత్తున జరిగాయని, ఆ సమస్యలు అన్నీ నేటికీ సజీవంగానే ఉన్నాయని ఎమ్మెల్యే జూలకంటి వాపోయ్యారు. అధికారులు ప్రజా సమస్యలపై స్పందించకపోవడం వలనే.. ప్రజలు నన్ను వెతుక్కుంటూ వస్తున్నారని చెప్పారు. అధికారులు గ్రౌండ్ లెవల్ సమస్యలను పరిష్కరిస్తే.., ప్రజా ప్రతినిధులకు వారి గోడు విన్నవించుకోవాల్సిన పరిస్థితి ఉండదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలానే నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో రేషన్ బియ్యం సరిగా అందడం లేదని, సివిల్ సప్లై అధికారుల దీనిపై దృష్టిసారించాలని సూచించారు. అంతేకాక వెనుకబడ్డ పల్నాడు అందించాల్సిన నిధులు, సబ్సీడీలను వెంటనే అందేలా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చొరవ చూపాలని కోరారు.

**వెల్లువెత్తిన ప్రజా సమస్యలు ..**
మాచర్ల నియోజకవర్గం పరిధిలో కారంపూడి, దుర్గి, మాచర్ల రూరల్, వెల్దుర్తి, రెంటచింతల మండలాల నుంచి ప్రజా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వంలో జరిగిన భూ దందాలు, కబ్జాలు, సామాజిక పింఛన్లు, రైతాంగ సమస్యలు వంటి అధిక మొత్తంలో ఫిర్యాదులు అధికారులకు అందాయి. మండలాలు వారిగా చూసుకుంటే కారంపూడి - 12, దుర్గి %-% 65, రెంటచింతల - 25, వెల్దుర్తి - 87, మాచర్ల రూరల్ - 111, మాచర్ల మున్సిపాలిటీ -152 కాగా.. మొత్తం - 452 ఫిర్యాదులను ప్రజలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజరు గనోరె, డీఆర్వో మురళీ కృష్ణ, ఆర్డీవో మురళీ, డీఎఫ్ వో కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చేతులు కాళ్ళు కట్టేసి నిప్పుపెట్టారు.



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, రామసముద్రం, 12 మే 2025:**
రామసముద్రం మండలం, చెంబకూరు గ్రామ శివారులోని పొలాల్లో ఒక గుర్తు తెలియని మహిళను చేతులు, కాళ్లు కట్టివేసి, కాల్చి చంపినారు. ఈ మహిళ వయసు సుమారు 20 నుండి 30 సంవత్సరాల మధ్యగా ఉండవచ్చు.ఈ మహిళ ఆచూకీ తెలిసిన వారు లేదా ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినవారు వెంటనే క్రింది ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వగలరు:SI రామసముద్రం: 9440900702
CI: 9490617891.

## ప్రజాసమస్యల పరిస్కారం కొరకు మదనపల్లి శాసనసభ్యులు, ఏం షాజహాన్ బాషా పర్యటన



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 12 మే 2025:**
నేడు ప్రజా సమస్యల పై వార్డు పర్యటనలో భాగంగా మదనపల్లి లోని గాంధీ పురం కుమార్ పురం నందు అధికారులతో పర్యటించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని తక్షణమే రోడ్లు నీళ్ల కాలువలు నిర్మించాలని ఆదేశించిన మదనపల్లి శాసనసభ్యులు ఏం షాజహాన్ బాషా గారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఘోర రోడ్డు ప్రమాదం



- ఒక మనిషి అక్కడికక్కడే మరణించాడు

**జనసముద్రం న్యూస్ కుక్కునూరు :మే 12**
భద్రాచలం నుంచి కుక్కునూరు వెళ్లే మార్గం మధ్యలో అనగా బంజరగూడెం టర్నింగ్ వద్ద భారీ యాక్సిడెంట్ జరిగింది ప్రమాదవశాత్తు పదుల్లోకి బైక్ దూసుకెల్లడం జరిగింది ఆ బైక్పై ఇద్దరు వ్యక్తులు ఉన్నారు ఒకరికి తీవ్ర గాయాలు జరిగాయి జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దగ్గర్లో ఉన్న అమరవరం హాస్పటల్ కు తరలించారు అక్కడికక్కడే మరణించాడు పసుపు కలర్ బైక్ గోధుమ కలరు టీ షర్టు చామన చాయ అతని పక్కన ఒక బ్యాగు ఉన్నాయి వాళ్ళు చతిస్గడ్ చెందిన వారీగా పోలీస్ వారు గుర్తిచారు

## నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు చొరవతో పల్లె బాటలకు మరోసారి మహర్దశ

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 12**
నరసరావుపేట ఎంపీ,టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీ కృష్ణ దేవరాయలు చొరవతో మరోసారి పల్నాడు గ్రామాల్లోని డొంకలు, పొలాలు రోడ్లు అభివృద్ధి బాట పట్టనున్నాయి. తరచు రైతులు, గ్రామస్థుల నుండి వస్తున్న అభ్యర్థణల మేరకు.. గత ప్రభుత్వంలో ఎంపీగా ఉన్నప్పుడు మంచి ఆలోచన చేసి.. తన సొంత నిధులు, కొంత రైతుల సహకారం తీసుకుని మంచి ప్రణాళికలతో గ్రామాల్లోని రోడ్లను, డొంకలను అభివృద్ధి చేయించిన విధానాన్ని మరలా పునరావృతం చేయిస్తున్నారు. కేవలం 10 నెలల్లో 86 గ్రామాల్లో,, 435 కి. మీ మేర గతంలో అభివృద్ధి చేసి.. ఆ గ్రామాల్లో కొత్త కళను తీసుకు వచ్చారు.అలాగే మరలా పల్నాడు ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనతో శ్రీ కృష్ణ దేవరాయలు.. ఈరోజు అభివృద్ధి పనులను ప్రారంభింప చేశారు.ఎంపీ కృష్ణ దేవరాయలు తన సొంత నిధులని వెచ్చించి.. మెషినరీ ( క్రేన్ లను ) పంపిస్తే.. గ్రామంలోని నాయకులు, రైతులు.. ఆయిల్ కొట్టించుకుని,, లభ్యతను బట్టి గ్రావెల్, మట్టిని సేకరించి.. అభివృద్ధి పనులు



చేయించుకుంటున్నారు.ఈరోజు కారంపూడి మండలం, కాకానివారి పాలెంలో,, 3కి. మి మేర రోడ్డు అభివృద్ధికి పనులు ప్రారంభం అయ్యాయి.అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించుకునేందుకు రైతులు, నాయకులు, గ్రామస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు

## కోటప్పకొండ గిరి ప్రదక్షణలో అపశృతి .



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 12.**
ప్రముఖ శైవ క్షేత్రం నరసరావుపేట మండలం కోటప్పకొండ గిరిప్రదక్షణలో సోమవారం అపశృతి నెలకొంది. గిరి ప్రదక్షిణ చేస్తూ భక్తుడు ప్రసాద్ (51) ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. మృతుడు స్వగ్రామం చిలకలూరిపేట మండలం పురుషోత్తపట్నం. గుండెపోటు రావడంతో ఆ భక్తుడు మృతి చెంది ఉంటాడని తోటి భక్తులు భావిస్తున్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి జరిగే కౌన్సిలింగ్ ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలి..

- ప్రిన్సిపాల్ కొత్తూరు లక్ష్మయ్య.

**దామరచర్ల మండలం.మే 12.(జనసముద్రం న్యూస్):**
పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి జరిగే కౌన్సిలింగ్ ను సద్వినియోగ పరుచుకోవాలని మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ కొత్తూరు లక్ష్మయ్య ప్రకటనలో తెలియచేసారు,2025-26 విద్యా సంవత్సరానికి గాను మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలుర పాఠశాల,కళాశాల లో ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ఎంఇసి గ్రూప్ లో 40 సీట్లు అలాగే సిఇసి గ్రూప్ లో 40 సీట్లకు ప్రవేశానికి ఈనెల 15వ తారీకున



మిర్యాలగూడ లోని అనంతపురం గురుకుల ప్రతిభ కళాశాలలో ఉదయం 11 గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సంబంధిత అన్ని ధ్రువీకరణ పత్రములతో హాజరుకావాలని కోరారు.

## కన్నుల పండువుగా సీతారాముల కళ్యాణం

**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్ ,మే 12:**



రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సోమవారం పౌర్ణమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం కన్నుల పండువుగా జరిగింది. కోదండ రామాలయంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికపై పూలమాలతో పట్టు వస్త్రాలతో ముస్తాబు చేసిన సీతారాములను ఉంచారు. వేదమంత్రాలు మధ్య సీతారాముల కళ్యాణ క్రతువును అర్చకులు వైభవంగా నిర్వహించారు. కళ్యాణి తిలకించడానికి పెద్ద సంఖ్యలోభక్తులు హాజరైనారు కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు .ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రవణ్ కుమార్ మనోజ్ కుమార్ టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలి

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, మే 12:**
ఒంటిమిట్ట మండలము ఒంటిమిట్ట యూనిట్ లో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025 భాగం గా గ్రామస్థాయి లో ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించేందుకు సోమవారం ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహించారు దండోరా వేయిస్తూ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పోస్టర్లు అంటించడం కరపత్రాలు పంచడం అనంతరం ర్యాలీ చేస్తూ ప్రకృతి వ్యవసాయం నినాదాలు చెప్తూ అవగాహన కల్పించారు. అనంతరం ఆ యొక్క యూనిట్ లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులను రైతు సేవ కేంద్రం నందు విలేజ్ కన్వర్జెన్స్ మీటింగ్ పెట్టుకొని రైతులకు పిఎండిఎస్ యొక్క ఉపయోగాలు మరియు ప్రకృతి




వ్యవసాయం యొక్క ఆవశ్యకత గురించి తెలియ చేశారు . అనంతరం ఆదర్శ రైతులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి గ్రూపును ఏర్పాటు చేయాలి




- తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన విద్యార్థి సంఘం నాయకులు

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు:- మే12**
మండల కేంద్రంలోనీ పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం మాట్లాడుతూ చిలమత్తూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి గ్రూపు లేక పోవడంతో మండలంలోని పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఈ గ్రూపు లేకపోవడంతో పేద విద్యార్థులు హిందూపురంలో ప్రైవేట్ కళాశాలకు వెళ్తున్నారు అక్కడ ఫీజుల భారాలు భరించలేక సగంలోనే చదువు మానేసిన పరిస్థితి నెలకొన్నది కనుక ఈ సంవత్సరం నుంచైనా సీఈసీ గ్రూపు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందచేశారు.. లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ సత్యసాయి జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయిరాం పి.డి.ఎస్.యూ మండల నాయకులు ఆఫ్రిద్ నరసింహమూర్తి మునీర్ పాల్గొన్నారు

## అల్లూరి జిల్లా జెర్రిలలో మెగా మెడికల్ క్యాంపు



**జిల్లా ఇంచార్జి,,జన సముద్రం న్యూస్ తేది 12**
అల్లూరి జిల్లా జీకె వీధి మండలం జెర్రీలలో బిగ్ టీవీ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో చేయూత వారియార్స్ ఫౌండేషన్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి అతి మారుమూల ప్రాంతమైన జెర్రెల పంచాయితీ చుట్టుప్రక్కల గ్రామాల నుండి రోగులు భారీగా తరలివచ్చారు, ఈ వైద్యసేవలు పొందుటకు గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు రక్త నమోన పరీక్ష చేయించుకుని వైద్యుల యొక్క సలహాలు సూచనలు తీసుకుని మందులు పుచ్చుకొని వెళ్లారు, అల్లూరి జిల్లాలో అతి మారుమూల ప్రాంతమైన జీకే వీధి మండలం జర్రె ల పంచాయతీకి నిపుణులైన వైద్యులు చేరుకొని బిగ్ టీవీ న్యూస్ ఛానల్ ద్వారా సేవలు అందించడం చాలా గర్వంగా ఉందని వైద్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో లోకల్ బిగ్ టీవీ న్యూస్ ఛానల్ రిపోర్టర్ కోటేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం ప్రజలు సంతోషం గా తిరిగి వెళ్లారు

# ఏపి 2047 స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రజా దీవెనలు ఉండాలని శివాలయంలో ప్రత్యేక పూజలు

- సంగమేశ్వర రథోత్సవంలో లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**కొత్త చెరువు, జన సముద్రం న్యూస్, మే 12 :-** ఆంధ్రప్రదేశ్ 2047 స్వర్ణాంధ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కొత్త చెరువు మండల కేంద్రంలో సంగమేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ముందుగా సంగమేశ్వర స్వామి ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.సంగమేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు.అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో పోలవరం,అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి అయితే అభివృద్ధిలో దేశానికే ఆంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని తెలిపారు.అనంతరం కొత్తచెరువు లో షాధిఖానా ను పరిశీలించారు.షాదిఖానా కు మరమత్తులు,రంగులు చేపట్టారు.ఈ పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.పుట్టపర్తి లో 19 వ వార్డుల్లో సతీష్ నాయక్ గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు,రామకృష్ణ ,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే



- టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అమడగూరు,జన సముద్రం న్యూస్,మే 12:-** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లె బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అమడగూరు టీడీపీ కమిటీ ఎంపికపై కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.టిడిపి ఎన్నికల కమిటీ లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిపార్టీ గెలుపుకు శాయ శక్తుల పని చేయాలని పిలుపునిచ్చారు.కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. పార్టీకి పనిచేయని వారిని కమిటీలో దూరం పెడతామని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం ఉంటే ప్రమాద సేవతో మరణిస్తే 5 లక్షల వరకు ప్రమాదం భీమా సౌకర్యం ఉందన్నారు.పార్టీలో పదవులు కావాలన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్న సభ్యత్వం తప్పనిసరి అని గుర్తు చేశారు. పార్టీకి పనిచేసిన వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపుని ఇస్తామని పేర్కొన్నారు. పదవులు తీసుకున్న కార్యకర్తలు టిడిపి బలోపేతానికి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమడ టిడిపి మండల కన్వీనర్లు గోపాల్ రెడ్డి,జయ చంద్ర,వలిపి శ్రీనివాసులు,రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కృష్ణమూర్తి , ఎల్ఐసి నరసింహులు,వల్లేపు సోమశేఖర్ ,టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి,గాయత్రి,గోవిందు, శంకర్ నాయుడు,నాగేంద్ర,భాస్కర్ , రమణ,నంజప్ప,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి



- జిల్లా ఎస్పీ వి.రత్న
- జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 70 పిటీషన్లు

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 12:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు,రస్తా వివాదాలు,తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు,డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి బ్రహ్మశ్రీ జ్ఞాని జైల్ సింగ్ జాతీయ అవార్డు అందుకున్న డా. కొల్లూరి !




**జనసముద్రం న్యూస్ పెదన)మే12** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) స్థాపించి ఐదు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డుల ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో పెదన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) గత నాలుగు దశాబ్దాలు పైగా పెదన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమములు నిర్వహించారు. డా. కొల్లూరి అందించిన నిస్వార్థ సేవలను గుర్తించిన ఏపీజేయు వారు జ్ఞాని జైల్ సింగ్ అవార్డును ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ సలహాదారులు షరీఫ్ ఏపీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు తదితరులు డా. కొల్లూరిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి సర్టిఫికెట్ మెడల్ తో పాటు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ మెమోరియల్ జాతీయ అవార్డు గ్రహీత డా. కొల్లూరి మాట్లాడుతూ నాకు భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డు రావడానికి సహకరించిన ఏపీజేయు సెలెక్టెడ్ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు డా. కొల్లూరి.

## నా భూమిని పిన్నెల్లి కొట్టేశాడు.రామిశెట్టి లక్ష్మీనర్సమ్మ



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్ మే 12.** మాచర్ల రూరల్ మండలం, రాయవరం గ్రామానికి చెందిన రామిశెట్టి లక్ష్మీనర్సమ్మకు చెందిన ఎకరం నర భూమిని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన అనుచరులు బెదిరించి ఆన్ లైన్ లో ఎక్కించుకున్నారని బాధిత కుటుంబ వాపోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో లక్ష్మీనర్సమ్మ ఆమె భర్తతో వచ్చి ఎమ్మెల్యే జూలకంటి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు లను కలిసి, అర్జీలో ఆమె గోడు వెల్లబుచ్చుకుంది. 30 సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న రెండునర ఎకరాల భూమిలో హైమావతి అనే మహిళా తమ ప్రమేయం లేకుండా ఎరకంనర భూమిని ఆన్ లైన్ లో ఎక్కించుకున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ వద్ద అవేదన వ్యక్తం చేశారు. అదేమిటి అని నిలదీయగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి, ఆయన అనుచరులు ఫోన్ ద్వారా చంపుతాం అని బెదిరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

### 40 ఏళ్ల అంగవైకల్యంలో ఈ రోజే మంచి జరిగింది

కేతావత్ రవి నాయక్దతనకు సదరన్ సర్టిఫికెట్ కోసం అధికారులు చుట్టు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని కంచరగుంట శివారు గ్రామమైన మంగాపురం తండాకు చెందిన కేతావత్ రవినాయక్ ఎమ్మెల్యే జూలకంటి వద్ద మొరపెట్టుకున్నారు. ఆయన అర్జీని పరిశీలించిన ఎమ్మెల్యే . రవి నాయక్ దుస్థితి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలానే 40 ఏళ్లగా వైకల్యంతో బాధపడుతున్న తనకు కనీసం ట్రై సైకిల్ కూడా ఇవ్వలేదని బాధిత రవి వాపోగా.., తక్షణమే ట్రై సైకిల్ ఒకటి తెప్పించి..,అందజేయాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఇరువురు అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు రవి నాయక్ ట్రై సైకిల్ ను ఏర్పాటు చేసి.., ఎమ్మెల్యే జూలకంటి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతులు మీదిగా అందజేశారు. దీంతో తక్షణమే తన గోడు విన్న ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.


## ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించండి..!

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 12.** నియోజకవర్గంలోని రైతాంగం ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం మాచర్ల పట్టణంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ అధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు వేసవిలో పచ్చిరొట్టెకు బదులుగా దుక్కుల్లో వాడుకునే 30 రకాల ధాన్యాలతో కూడిన కిట్లును పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదిగా అందజేశారు. అలానే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు పీజీఎస్ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన పరిచే విధంగా మాచర్ల నియోజకవర్గంలో ఒక వ్యవసాయ క్షేత్రాన్ని ఫైలెట్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి, ప్రాజెక్ట్ మాస్టర్ ట్రైనర్ వినోదా, సిబ్బంది అబ్దుల్ నభీ, వాణీ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**దామరచర్ల మండలం.మే 12.(జనసముద్రం న్యూస్):** మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి జాతరను కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అంగరంగ వైభవంగా నిర్వహించారు,ఇట్టి జాతర మహోత్సవానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్,కొమ్ము దాసు,నరసింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండ రామాలయం ఎదుటనిరసన



**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్ ,మే 12:** తిరుమల దేవస్థానంలో తొలగించిన అన్నమయ్య ,ఆంజనేయ స్వామి విగ్రహాలను వెంటనే పునరుద్ధరించాలని సోమవారం అన్నమయ్య జిల్లా జానపద భజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో సోమవారం ఒంటిమిట్ట కోదండ రామాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య ప్రజలు పాల్గొన్నారు

## ప్రజల వద్దకు ప్రజా పాలన . ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 12.** మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ వివిఎన్ గార్డెన్ నందు మాచర్ల నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు తెలుసుకునుటకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ప్రజా పరిష్కార వేదికను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలంలోని సమస్యలను నమోదు చేసుకోవడం జరిగింది. కారంపూడి మండలం నందు 12 గా, దుర్గి మండలంలో 65 గా, రెంటచింతల నందు 25 గా, వెల్దుర్తి మండలం నందు 87 గా, మాచర్ల రూరల్ ఏరియా నందు 111 గా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియా నందు 152 సమస్యలు నమోదు అవ్వడం జరిగింది, మొత్తం 452 సమస్యలు ప్రజా వేదిక నందు నమోదు జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ మరియు పోలీసు సిబ్బంది కలిసి పనిచేసి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపవలసింది గా ఎమ్మెల్యే కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, డిఆర్ఓ, ఆర్డీవో మరియు ఇతర జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.

## సర్వమత సమావేశం ఏర్పాటుచేసిన ఎంవి చరణ్. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరసరావుపేట.




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 12.** సోమవారం ది.12.05.2025 నాడు,నరసరావుపేట 1 టౌన్ పోలీస్ స్టేషన్లో హిందూ, ముస్లిం మరియు క్రైస్తవ సముదాయ పెద్దలు మరియు దేవాలయాలు, చర్చిలు, మసీదుల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మతపరమైన ప్రార్థనా స్థలాలలో సీసీ కెమెరాల వ్యవస్థాపనపై సుదీర్ఘంగా చర్చించబడింది.ఈ చర్య ద్వారా భద్రతను బలోపేతం చేయడం, భక్తులు మరియు ప్రార్థనకారుల ఆస్తి, ప్రాణ రక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం, అలాగే సామాజిక సమరసతను నిలబెట్టడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించబడింది.సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు, ప్రార్థనా స్థలాల బాధ్యులు ఈ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలిపి, అవసరమైన సహకారాన్ని అందించేందుకు అంగీకరించారు.

# జిల్లా ఎస్పీకి 75 ప్రజా ఫిర్యాదు

**- పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ .**




పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ , మే 13.

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 75 ఫిర్యాదులు అందాయి.

? ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ గారు సూచించారు.

? పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామానికి చెందిన బీసుపోగు మరియమ్మ భర్త అయిన ఎలమంద సుమారు 24 సం క్రితం ఆక్సిడెంట్ లో చనిపోయినట్లు, ఫిర్యాది మగ సంతానం అయిన 25 సం.ల అనీల్ 1 1/2 క్రితం క్యాన్సర్ తో చనిపోయినందు వలన ఫిర్యాది మామ అయిన బీసుపోగు కోటేశ్వరరావు ఫిర్యాది కి ఎలాంటి ఆస్తి ఇవ్వమని, అడిగితే ఇల్లు కూడా సంబంధం లేదు అని బెదిరిస్తునందుకు గాను ఏ ఆధారం లేని ఫిర్యాది బ్రతుకు కొరకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది.

– క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందినటువంటి మౌలాలి చికెన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు, 2015 వ సంవత్సరంలో మేడా భాస్కర రావు వద్ద స్వాతి నాకు అగ్రిమెంట్ వ్రాయించుకొని గత 10 సంవత్సరముల నుండి ఆ స్థలంలో ఎంజాయ్మెంట్ లో ఉన్నట్లు, ఫిర్యాది స్నేహితుడైన మేకల వెంకటేశ్వరరావు గారి అమ్మాయి వివాహం నిమిత్తం స్థలం కాగితాలను షేక్ గుడిపూడి మాబు శుభాని వద్ద తనకా పెట్టి 1,50,000 తీసుకున్నట్లు తదుపరి ఫిర్యాది 1,36,000 30 స్థలం కాగితాలు ఇవ్వమని మిగిలిన 14000 తీసుకొని వెళ్ళినట్లు అందుకు గాను షేక్ గుడిపూడి మాబు సుభాని స్థలం అమ్మేశాను నీ చేతనైతే నువ్వు నాకు ఇవ్వాల్సినది 14000 కాదు బూతులు తిట్టే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నందుకు గాను గుడిపూడి మాబు సుభాని పై చట్టపరమైన చర్యలు తీసుకున్న వలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

– నరసరావుపేట షాలిం నగర్ కు చెందిన వేముల మోహన్ రావు బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ లో విధులు నిర్వర్తించి రిటైర్డ్ అయినట్లు, ఫిర్యాదుకి షాలిం నగర్ వైఎస్ఆర్ బొమ్మ వద్ద సొంత స్థలం ఉన్నట్లు, సుమారు 2 నెలల నుండి ఫిర్యాదు కుమారుడైన వేముల ప్రసాద్ మరియు అతని కుమారుడైన వేముల దర్శన్ ప్రతిరోజు పైన తెలిపిన స్థలము వారి పేరుతో వ్రాయమని ఫిర్యాదు అద్దె కు ఉంటున్న ఇంటి వద్దకు వచ్చి దౌర్జన్యం చేస్తూ వారికి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ దౌర్జన్యం చేసినట్లు, సుమారు ఆరు నెలల క్రితం ఇంటి మీదకు వచ్చి ఫిర్యాదును బెదిరించి స్థలము కాగితాలుబలవంతంగాలాక్కొని వెళ్లిపోయినందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

– చిలకలూరిపేట పట్టణమునకు చెందిన సువర్ణ లక్ష్మి ఆమె చిలకలూరిపేట కు చెందిన ఢీకొండ హరి శంకర్ అనే వ్యక్తి (మిలటరీ నందు పని చేసి రిటైర్డ్ అయినాడు) పల్నాడు– కో– ఆపరేట్ – సొసైటీ బ్యాంక్ ఏర్పాటు చేసి ఆర్డీలు, చిట్టీలు వేస్తూ జనం దగ్గర డబ్బులు కట్టించుకుంటూ, సుమారుపదిమంది బాధితుల వద్ద 60,00,000/– డబ్బులు కట్టించుకుని వారికి సమాధానం చెప్పకుండా ఇబ్బంది పెడుతున్నట్లు, ఈ పల్నాడు కో ఆపరేట్ సొసైటీ బ్యాంక్ నకు ఢీకొండ హరి శంకర్ బోర్డు మెంబర్ కాగా, అతని భార్య ఢీకొండ ఉమా చైర్మన్ గా వ్యవహరిస్తూ కొన్ని రోజుల క్రితం బ్యాంకు ను వేరే వ్యక్తులకు అప్పగించినారు.

ప్రస్తుతం 60 లక్షల దాకా రావాల్సిన డబ్బుకు ఎటువంటి సమాధానం చెప్పకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

– పెదకూరపాడు గ్రామానికి చెందినటువంటి దిడ్ల అనిత కు 14 సంవత్సరముల క్రితం దిడ్ల మహేష్ తో వివాహం అయినట్లు, అనంతరం ఒక మగ ఒక ఆడ సంతానం కలిగినట్లు, ఫిర్యాదు భర్త వివాహానికి ముందు నుండే మద్యానికి అలవాటు పడి డబ్బుల కొరకు ఫిర్యాదును కొడుతూ,

ఇబ్బందులు పెడుతూ ఇల్లు, సంసారం అనే బాధ్యత లేకుండా ప్రతినిత్యం తాగుతున్నట్టు అదేమనిఅడిగితేచిత్రహింసలకుగురి చేస్తున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడమైనది.

– దుర్గి గ్రామానికి చెందిన పాలపాటి నారాయణమ్మ భర్త సుమారు 20 సంవత్సరాల క్రితం మరణించినట్లు, ప్రస్తుతం ఫిర్యాది కూతురి వివాహం చేసి అప్పుల పాలై ఇబ్బంది పడుతున్నందుకు గాను, గతంలో అదే గ్రామానికి చెందిన రుద్రోజు నాగేశ్వరరావు కు వడ్డీ కు ఇచ్చినటువంటి 1,80,000/– లు ఇవ్వమని ఎన్నిసార్లు డబ్బులు అడిగినా, పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టినను డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను ఫిర్యాదు తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

అదే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమునకు వచ్చినటువంటి వారికి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు వెల్ఫేర్ ఆర్ ఐ . గోపీనాథ్ గారి అధ్యక్షతన భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల 172 నుంచి అర్జీలు స్వీకరించాం**
**- లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి**
**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**





పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే13:-

ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు.శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పీజీఆర్ ఎస్ అమలలో భాగంగా పీజీఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి172 అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్,అభిషేక్ కుమార్,డిఆర్ఓ విజయ సారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు,

తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేకశ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు అధికారులు,మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,మండలాల ప్రత్యేక అధికారులురాష్ట్ర స్థాయి కేపీ ఐ ల శిక్షణ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మే 14,2025న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లాస్థాయి అధికారులు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పాల్గొనాలి.

మండల స్థాయి అధికారులందరూ మీ మండల స్థాయిలో జరిగే శిక్షణకు హాజరు కావాలి.అన్ని శాఖల ప్రధాన హెచ్ ఓ డి లు నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని అధికారులు ఆదేశించారు.జూన్ 5వ తేదీన జిల్లా అంతట అన్ని ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటాలి అందుకు ఎన్ని మొక్కలు అవసరము నివేదికలను డీఎఫ్ఓ వారికిరేపటిలోపులు అందజేయాలని ఆదేశించారు. ఈనెల మూడో శనివారం నందు ఈ నెల స్వచ్ఛ ఆంధ్ర థీమ్ భావన వేడిని తగ్గించండి.అనే కార్యక్రమం పై విస్తృతంగాకార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

మండలాల ప్రత్యేక అధికారులు మీ మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నారు వాటిని పరిశీలించాలని తెలిపారు,జిల్లాలో ఎక్కడ కూడా అతిసారా వ్యాధి ప్రభలవకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు.

విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు.సోమవారం నిర్వహించిన

పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు

1. ఎన్ పి కుంట మండలం, మల్లీ మీద పల్లి, కుంట్లపల్లి శివరామప్ప అనే నేను ధనియానిచెరు గ్రామపంచాయతీలో సర్వే నెంబర్ 16 లో మొత్తం విస్తీర్ణం 2.82 సెంట్లు భూమి నాకు కలదు గతంలో పాస్ పుస్తకం మంజూరు చేశారు.ప్రస్తుత ఆన్లైన్ లో 2.02 సెంట్లు కలదు. మా భూమిని సక్రమంగా సర్వే నిర్వహించి పాస్ పుస్తకం మంజూరు చేయవలసిందిగా వినతుల మాకు రావలసిన భూమిని పాస్ బుక్ నందు నమోదు చేయాలని వినతులు అందజేశారు.

2. తనకల్లు మండలం గుర్రం బైలు గ్రామపంచాయతీ బాబే నాయక్ తండాలో బి కొండపు నాయక్ అని నేను సర్వే నంబర్ 332,371,రెండు ఎకరాల 43 సెంట్లు డి పట్టా మంజూరు చేయడం జరిగింది. వన్ బీ చేయవలసిందిగా వినతులు అందజేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు,పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ జేడీ పద్మావతి,ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్,ఎల్ డీ ఎమ్ రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డీసీ హెచ్ వో తిపేంద్ర నాయక్,గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు,సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి,హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డిఇఓ క్రిష్టప్ప,డీపీవో సమత,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి,బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి,ఏపీ ఐఐ సీ జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహాని,

ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ,ఫిరోజ్ బేగం,జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ,ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, ఉమ్మడి జిల్లా జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య,హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ శాఖాధికారి రామకృష్ణ,క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపర్ణ హాస్పిటల్ ను సందర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 13:-

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణవీధిలో నూతనంగా నిర్మించిన అపర్ణ హాస్పిటల్ ను సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అపర్ణ హాస్పిటల్ నిర్వాహకులు పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి రాబోయే రోజులలో ఈ హాస్పిటల్ దినదిన అభివృద్ధి చెందాలని వారికి సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి కి అపర్ణ హాస్పిటల్ నిర్వాహకులు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత చేరువుగా నియోజక వర్గ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక:పల్నాడు కలెక్టర్.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 13.

మాచర్ల నియోజక వర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం లో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి, ఇతర జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మైనారిటీల ఆధ్వర్యంలో మదార్ కు ఘన సన్మానం..!





పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 13.

మాచర్ల మున్సిపాలిటీ చైర్మన్ మదార్ సాహెబ్ ను గురజాల నియోజకవర్గం ముస్లీం మైనారిటీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. పిడుగురాళ్లలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా మైనారిటీ మాజీ అధ్యక్షులు అమీర్ అలీ, పలువురు టీడీపీ నాయకులు మదార్ ను ఘనంగా దిశ్శాలువాలు, పూల దండలతో సత్కరించారు. మైనారిటీ సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందని.., ముస్లీంలకు ఉన్నత పదవులు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

ఈ సన్మాన కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముటుకూరు సుభానీ, షేక్ సైదా తదితరులు ఉన్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు
# కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి





రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 13:-

రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారి జన్మదినం సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మౌర్య రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఈ వేడుకలలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ.... నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే మన ప్రియతమ నాయకులు పల్లా శ్రీనివాసరావు గారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఏకోనాంపేటలో నీటి కుంటల పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ నీటి యాజమాన్య సంస్థ అధికారులు





జనసముద్రంన్యూస్, మాచర్ల, మే13

ది 12.5.2025 అనగా సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ పల్నాడు జిల్లా వారు మాచర్ల మండలం ఎంపీడీవో ఆఫీసు లో మాచర్ల నియోజకవర్గం లోని 5 మండలాల ఏ.పి.ఓ లతో రివ్యూ నిర్వహించారు. ఫాం పాండ్స్ , సోక్ పీట్స్ మరియు కంపోస్టు పిట్ లు ప్రతి గ్రామంలో చేపట్టాలి అని తెలిపారు.

మాచర్ల మండలంలోని ఏకోనాంపేట గ్రామంలో సేద్యపు కుంటల పనులు పరిశీలించారు అలాగే గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు గురించి చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఏ.పి.డి గురజాల మల్లికార్జునరావు, ఏ.పి. ఓ. నాగ శ్రీనివాస్ మరియు ఉపాధిహామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు రమేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా భారీ అన్నదానం
# బాల బాలికలకు పాదరక్షలు వితరణ




ఓబులవారిపల్లి: జన సముద్రం, న్యూస్ మే 13:

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ టిడిపి నాయకులు ప్రముఖ ఎన్.ఆర్.ఐ ,ట్రాన్స్పోర్ట్ అధినేత నాగినేని రమేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు బాల బాలికలకు ఎండ తీవ్రతను గుర్తించిన టిడిపి నాయకులు నాగినేని రమేష్ నాయుడు పిల్లలందరికీ పాదరక్షలు (చెప్పులు )వితరణ చేశారు అనంతరం భారీ అన్నదానం జరిపించారు అంతకుముందు నాగినేని రమేష్ నాయుడు బర్తడే కేకును కట్ చేసి బాలబాలికులు వృద్ధులు దివ్యాంగులు ప్రత్యేక పండగ జరుపుకున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులు పాదచారులు ఎంతోమంది ఆకలి తీర్చుకున్నారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ఎన్ ఆర్ ఐ ట్రాన్స్పోర్ట్ అధినేత అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు (టిడిపి) తెలుగుదేశం పార్టీ నాయకులు నాగినేని రమేష్ నాయుడు ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో మరి ఎన్నో జరుపుకోవాలని ముక్కోటి దేవతల ఆశీస్సులు వారి కుటుంబానికి నిండుగా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ముక్కోటి దేవతల ద్వారా వారికి ఆశీర్వాదాలు తెలిపారు ఎంతోమంది విద్యార్థులకు పాదరక్షలు వితరణ చేసిన ఎంతోమందికి భారీ అన్నసంతర్పణ చేసిన ఎన్.ఆర్.ఐ ట్రాన్స్పోర్ట్ అధినేత (టిడిపి) తెలుగుదేశం పార్టీ చిన్నఓరంపాడు నాయకులు ఎన్ఆర్ఐ ట్రాన్స్పోర్ట్ అధినేత నాగినేని రమేష్ నాయుడు గొప్ప మానవత్వం చాటుకున్నారు.

## వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 13**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పటేల్ కుంట పార్క్ లో జి.ఎచ్.ఎం.సి వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై వారి చేతులమీదుగా కుక్క పిల్లలను దత్తత తీసుకునేవారికి అందించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జి.ఎచ్.ఎం.సి వెటర్నరీ శాఖ వారు నిర్వహించిన వీధి కుక్కల దత్తత కార్యక్రమం అభినందించదగ్గ విషయం అని అన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వలన అవి ఎంతో విశ్వాసంగా ఉండి దొంగలను మరియు అపరిచితులను ఇంటిలోకి రానియ్యకుండా అవి కాపాలా ఉంటాయని అన్నారు. రెండు పూటలా అన్నం పెడితే చాలు మీ ఇంటి నేస్తాలై మీ కుటుంబాన్ని సంరక్షిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు పప్పీస్ ను పార్కులో మార్నింగ్ వాకింగ్ వచ్చేవాళ్ళు దత్తత తీసుకున్నారు. అయితే దత్తత ఇచ్చిన కుక్క పిల్లలను కూడా నెలకి ఒక్కసారైనా వాటి సంరక్షణ ఎలా ఉందో చూడాలని వెటర్నరీ వారికి సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గాజులరామరం సర్కిల్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ దీపక్, మురళి, గణేష్, శ్రీకాంత్, సాయి, శీను తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై చర్చించిన కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 13**

కూకట్పల్లి కేపీహెచ్బీ డివిజన్ 7వ ఫేస్ కు సంబంధించిన అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ని సోమవారం నాడు కలిసి కాలనీ సమస్యలపై చర్చించారు ..ఇందులో ప్రధానంగా రహదారికి ఆనుకుని ఉన్న అక్రమ దుకాణాలకు సంబంధించి మరియు స్ట్రీట్ లైట్స్, డ్రైనేజ్ వ్యవస్థ గురించి సమస్యలు వివరించగా వెంటనే సంబంధించిన అధికారులకు కార్పొరేటర్ అక్కడి నుంచే ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాల్సిందిగా సూచించారు అధికారులు సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు ..



ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో ప్రతాప్, హరిబాబు, వేణుగోపాల్ బాబు,అప్పారావు, అంజిబాబు, అల్లం వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ మరియు ఏ డి హెచ్ఓసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలను పరిశీలించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ,డాక్టర్ ఎ. భగవాన్.



**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 13 :**

మహాబూబాబాద్ జిల్లా ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్నతో కలిసి బేతోలు, మాధాపురం, రాయినిపట్నం, తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులను, పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ, వెదురు, తేనె టీగల పెంపకం, మొదలైన వాటిని చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ చీనానాయక్, శాస్త్రవేత్తలు డాక్టర్ కె. నాగరాజు, ఎ. ప్రశాంత్, ఆర్. కె. వేంకట లక్ష్మి, ఆర్. శ్రీనివాస రావు, సూపరింటెండెంట్,జి.కరుణాకర్,జూనియర్ అసిస్టెంట్ మరియుటి.జి ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎరుకల నాంచారమ్మ కళ్యాణ మహోత్సవం

### -పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.రాజయ్య,ప్రక్క రాష్ట్ర ఎమ్మెల్సీ కె.రవి బాబు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.13)జనసముద్రం న్యూస్**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో సోమవారం రోజున ఎరుకలి నాంచారమ్మ కల్యాణ మహోత్సవం మహా వైభవంగా జరిగింది.కుల సంఘ పండితుల మంత్రోచ్ఛారణలు,డప్పు వాయిద్యాల, భక్తజనులజయజయధ్వనుల మధ్య వైభవంగా కళ్యాణం జరిగింది.నాంచారమ్మ కళ్యాణానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.రాజయ్య,పక్క రాష్ట్ర ఎమ్మెల్సీ కె.రవిబాబు పాల్గొన్నారు.



ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమాల్లో ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి కుమార్,సంఘం అధ్యక్షుడు కూతాడి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు కే భాస్కర్,డిసిసి ఉపాధ్యక్షుడు కే.రాఘవరెడ్డి,మండల ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూషణం,ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అందేల హరీష్ ,మాజీ ఎంపీటీసీ బంధారపు సుమలత లక్ష్మణ్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు సదానందం గౌడ్,తోట బాబు కూతాటి మహేష్ పాల్గొనగా,తాసిల్దార్ నాగేశ్వరరావు,ఎస్సై భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు.

## సత్యనారాయణకు "సాహితీ రత్న" పురస్కారం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 13**

మహబూబాబాద్ జిల్లా సత్యనారాయణకు సాహితీ రత్న" పురస్కారం ఈనెల 10 11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులో ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయసాహితీ సాంస్కృతిక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "సాహితీ పట్టాభిషేక మహోత్సవములు బిప్రపంచ తెలుగు సాహితి సంబరాలు మహబూబాబాద్ కు చెందిన కవి రచయిత తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ సాహితీ రత్న"జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.

సంస్థ సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆంధ్ర ప్రదేశ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ సామాజికవేత్త నర్సిపల్లి హారిక చేతుల మీదుగా సత్యనారాయణ ను గజమాల, శాలువా, జ్ఞాపక ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు.

గతంలో కూడా సత్యనారాయణ పలు ప్రతిష్టాత్మక రాష్ట్ర జాతీయ స్థాయి పురస్కారాలు పొంది ఉన్నారు!

## మండలంలో వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశం

**సంబేపల్లి జనసముద్రం న్యూస్ మే 13:**

సంబేపల్లిమండలం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ వెలుగు శాఖల కన్వర్జేన్స్ సమావేశం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం రామచంద్రయ్యా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వాటి అనుబంధ శాఖలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రైతులకు అన్ని కుటుంబాలు ఎటువంటి రసాయనాలు లేని ఆహారం తీసుకోవాలి. కనీసం కుటుంబ అవసరాలకు ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలి.




కుటుంబాలన్ని ఎటువంటి రసాయనాలు వాడకుండా, ప్రకృతివ్యవసాయపద్ధతిలోనేపంటలుపండించుకోవాలి .తరువాత - భూమి మొత్తం ప్రకృతి వ్యవసాయం సాగు చేసేలా చూడాలి ప్రతి కుటుంబాలన్ని న్యూట్రీ గార్డెన్, నాటుకోళ్ల గొర్రెలు పెంపకం మొదలైన వాటితో సమీకృత వ్యవసాయం చేసేలా చేయాలి.

ప్రతి రోజు తీసుకునే ఆహారంలో ఖచ్చితంగా కనీసం ఐదు నుండి ఏడు (5-7) రకాల ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించే ఆహార పదార్థాలను తీసుకోవాలి అని తెలియజేశారు మాజీ జడ్పిటిసి ఎం నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రైతాంగం వారి పెట్టుబడులు తగ్గించి సమాంతర దిగుబడి వచ్చే విధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తగు సూచనలు సలహాలు రైతాంగానికి సకాలంలో ఇవ్వాలని అలాగే దేశీ ఆవులు ప్రతి రైతు దగ్గర పెంపొందించే విధంగా వాటిగోమయాలు ద్వారా పంటలు పండించినట్లయితే ప్రజల ఆరోగ్యము మరియు భావితరాలు బాగా సమృద్ధిగాఆరోగ్యంగాఉండేందుకుదోహదపడతాయని తెలియజేశారు అలాగే అన్నమయ్య జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగంలోని ఎన్ఎఫ్ఏ యశోద మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 26 లో భాగంగా ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలు వారిగా నమోదు చేస్తూ వారి పూర్తి సమగ్ర వివరాలు పొందుపరచాలని అలాగే

- గ్రామంలో ఉండే ప్రతి రైతు 25 నుంచి 30 రకాల విత్తనాలు ఎకరాకు 15 కేజీలు చొప్పున ప్రధాన పంట వేసే 45 రోజులు ముందు మన పొలంలో వెతుకున్నట్లైతే వేసవికాలంలో భూమి కప్పి ఉంచడం వల్ల భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది నేలనుకున్నవారు స్థాయి దీనివల్ల ప్రధాన పంటకి అన్ని రకాల పోషకాలు అన్ని ప్రధాన పంటమంచి దిగుబడి వచ్చేందుకు అవకాశాలున్నాయి కనుక ప్రతి రైతు పిఎండిఎస్ పద్ధతిని అవలంబించాలని తెలియజేశారు

ఏపీఎం సంజీవరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ సంఘ సభ్యురాలు వారికున్న పొలంలో వారి కుటుంబాల అవసరాల రిత్యా ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించి అటువంటి ధాన్యాన్ని ఆహారంగా తీసుకోవాలని అలాగే వివోఏ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐ సి ఆర్ పి ఇరువురు గ్రామంలోని సభ్యులకు మరియు రైతులకు అవగాహన కల్పించి సులభతరమైన వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం వాటి ఫలాలను ప్రతి ఒక్క సభ్యురాలు పొందాలని తెలియజేశారు డిస్టిక్ మోడల్ మేకింగ్ ట్రైని సుబ్రహ్మణ్య ఆచారి మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామంలో అన్ని రకాల కూరగాయలు ప్రతి రైతు పండించే విధంగా ఏటీఎం మోడల్ ఏ గ్రేట్ మోడల్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గ్రామానికి 10 చొప్పున ప్రణాళికలు తయారు చేయడం జరిగింది అగ్రికల్చర్ ఏఈఓ ప్రతాప్ మాట్లాడుతూ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు వారి గ్రామాల్లో ఈ పంట నమోదులో ప్రకృతి వ్యవసాయం చేస్తే పొలాలని నమోదు చేయాలి అలాగే మరింత విస్తీర్ణం పెంచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రయ్య మరియు మాజీ జడ్పిటిసి నర్సారెడ్డి వెలుగు ఏపిఎం సీసీలు వివో ఏలు అగ్రికల్చర్ ఏఈఓ ప్రతాప్. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రకృతి వ్యవసాయ. ఐసిఆర్పీలు .యూనిట్ ఇన్చార్జులు. ఎంఏ. ఎస్బిడిఏ. డి ఎంఎం టి లు. ప్రకృతి వ్యవసాయ ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ డి ఎస్ స్కీం ద్వారా గ్రామాలలో 24 గంటలు మెరుగైన విద్యుత్

- ప్రజలకు ఇబ్బంది లేకుండా కరెంటు పోల్లు నాటాలి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- ఆర్డీఎస్ స్కీం ప్రోగ్రెస్ పెంచాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి






**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 13:**

ఆర్ డి ఎస్ స్కీం ద్వారా గ్రామాలలో 24 గంటలు మెరుగైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి ఆర్డీఎస్ స్కీం పై ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి ఆర్డిఎస్ స్కీం ద్వారా త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చి 24 గంటలు మెరుగైన విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

జిల్లాలో జరుగుతున్న ఆర్డిఎస్ స్కీం వేగవంతం చేసి త్వరితన పూర్తి చేయాలని మంత్రివర్యులు సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ స్కీం నిర్వహణలో ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.

ఆర్డీఎస్ స్కీం అమలు చేయడం వల్ల గ్రామాలలో చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అంతేకాక గ్రామాలకు త్రీఫేస్ సప్లై ఇవ్వడం వల్ల ఎర్త్ సమస్యలు రాకుండాప్రమాదాలనుపూర్తిగానివారించవచ్చునన్నారు. గతంలో ప్రజలు లో వోల్టేజ్ సమస్య వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఇక నుంచి లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ..... ఆర్డిఎస్ స్కీం ద్వారా మారుమూల గ్రామాలలో సైతం చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు. ఈ స్కీం ప్రోగ్రెస్ పెంచి త్వరగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందులో భూ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. కరెంటు పోల్లు వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా నాటించాలన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయకుండా ఆర్డీఎస్ స్కీంను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇకనుంచి ప్రతి గ్రామంలో త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి 24 గంటలు గ్రామాలకు మెరుగైనవిద్యుత్తుసరఫరాచేయడంజరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, పవర్ గ్రిడ్ డిజిఎం కిరణ్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ కన్స్ట్రక్షన్ శ్రీనివాసరెడ్డి, రాజంపేట, మదనపల్లె, ఈ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్మాణం పూర్తి అయితే ఎపికి స్వర్ణయుగం

- కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలనే క్షేత్ర స్థాయిలో కమిటీలు ఏర్పాటు
- స్థానిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకుంటేనే గ్రామాలు అభివృద్ధి





**ఓడి చెరువు,జనసముద్రం న్యూస్,మే 13:-**

ఏపీలో పోలవరం నిర్మాణం పూర్తి అయితే రాష్ట్రానికి స్వర్ణ యుగం వస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ లో టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.ఏపీ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు దశా దిశా కలిగిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అందుకు క్షేత్ర స్థాయిలో టిడిపి నిర్మాణం పాటిస్తం చేసుకుంటే స్థానిక ఎన్నికల్లో గెలువు సాధ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి స్థానాలను సులువుగా గెలవాలంటే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. అన్ని స్థానాల్లో టిడిపి అభ్యర్థులు గెలిచినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. త్వరగా కమిటీలు పూర్తయితే జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలు కూడా పూర్తవుతాయన్నారు. టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఓడి చెరువు మండల టీడీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి,ఎంపీటీసీ శ్రీనివాసులు,సర్పంచ్ శంకర్రెడ్డి,టీడీపీసీనియర్ నాయకులు అంజినప్ప,పీట్ల సుధాకర్,జాకీర్,షఫి, బోరు రమణ,ఓబులరెడ్డి,మాజీ కన్వీనర్రాజారెడ్డి, ఎస్సీసెల్నాయకులురామాంజినేయులు, నిజాం,గంగాధర్,బాలు,శివారెడ్డి,మహిళా నాయకురాలు సుభాషిణి, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ నందుఅంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు





**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 13:**

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ లోని డిస్పెన్సరీ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్( ఈడి) చెన్నకేశవుల చిరంజీవి, జిఎం (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు పాల్గొన్నారు, ఈ డి చెన్నకేశవుల చిరంజీవి మాట్లాడుతూ నర్సుల, అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎటువంటి భేద భావం చూపించకుండా నిస్వార్థంగా తమ సేవలను అందించి వారు అనారోగ్యం నుండి కోలుకునే లా చేయడంలో అమ్మ తర్వాత అమ్మలాంటి పాత్ర ను పోషిస్తారని అలాంటి నర్సుల సేవలను గుర్తించి, తగు విధంగా గౌరవించడం అనేది చాలా మంచి విషయమని అందువలన నర్సులు ఆరోగ్యంగా ఉండి తద్వారా ఇతరులను కూడా ఆరోగ్యంగా ఉంచుటకు కృషి చేయవలెనని తెలిపారు, నర్సింగ్ రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు పి నాగమణి, సీనియర్ స్టాఫ్ నర్స్, ఉత్తమ స్టాఫ్ నర్స్ గా గుర్తించి ప్రశంస పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఈ డి చెన్నకేశవులు చిరంజీవి, జిఎం (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు, పవర్ ప్లాంట్ వైద్యాధికారి కే రవీందర్, ఫిట్ సెక్రటరీ సిహెచ్ సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలతో వన్యప్రాణులకు హాని

## - అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి

**జనసముద్రం న్యూస్ మే 13 జైపూర్ :**
అడవులు, ప్లాంటేషన్ లలో పేరుకుపోయే ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలతో పర్యావరణం కాలుష్యం కావడమే కాకుండా వన్య ప్రాణులకు హాని కలుగుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీ.శ్రావణి అన్నారు. అటవీ అభివృద్ధిసంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం జైపూర్ మండలంలోని కాన్కూరు సమీపంలో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లో ఉన్న ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతం మార్గాల మీదుగా వెళ్లేవారు ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయ వద్దన్నారు.





ప్లాంటేషన్లలో మద్యపానం నిషేధమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్లాంటేషన్లలో మద్యం సేవించి ఖాళీ సీసాలు,ఇతర ప్లాస్టిక్ పదార్థాలను పడేస్తూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. ఇట్లాంటి చర్యలను నియంత్రించడానికి, పలువురికి అవగాహన కలిగించడానికి అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ లో పేరుకుపోయిన ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలు తొలగింపు కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, కాగజ్ నగర్ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ ఎడ్ల లక్ష్మణ్, బెల్లంపల్లి ప్లాంటేషన్ మేనేజర్ విసునీత,ఫీల్డ్సూపర్ వైజర్ లు, వాచర్లు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ( టీపీడీపీఎంఏ) సమ్మె విరమణ

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ,మే13 :**
మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ చైర్మన్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ( టీటీడీ సీఎంఏ) గత 40 రోజులుగా చేపట్టిన పరీక్షల బహిష్కరణ సమ్మెను ఈ రోజు విరమించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ శ్రీ బాలకిష్టా రెడ్డి డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, వెంటనే పరిష్కరించవలసిందిగా కోరగా... ముఖ్యమంత్రి గారు సుముఖంగా స్పందించి డిగ్రీ కళాశాలల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేస్తామని గట్టి హామీ ఇవ్వడంతో. ఉన్నత విద్యా మండలి చైర్మన్ శ్రీ బాలకిష్టా రెడ్డి అన్ని యూనివర్సిటీల, రాష్ట్ర కమిటీలతో మాట్లాడి స్వయంగా చైర్మన్ బాధ్యత తీసుకుని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలకు హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించినట్లు మరియు అన్ని విశ్వవిద్యాలయల



పరిధిలో పరీక్షలు ప్రారంభిస్తామని టి పి డిపిఎంఏ ప్రకటించింది.
ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల జాప్యం వల్ల ప్రైవేట్ కళాశాలలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, వెంటనే తగు చర్యలు తీసుకోవడానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ శ్రీ బాలకిష్టా రెడ్డి ద్వారా ప్రయత్నం చేసినందుకు ప్రభుత్వానికి మరియు ఉన్నత విద్యా మండలి చైర్మన్ శ్రీ బాలకిష్టా రెడ్డి టి పి డిఎంఏ ధన్యవాదాలు తెలియజేసింది.
ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలమయ్యాయని, విద్యార్థుల పట్ల బాధ్యతతో సమ్మెను విరమించాలని, భవన యజమానులు, అధ్యాపకులు సహృదయంతో కళాశాలల యాజమాన్యాలకి సహకరించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి గారు కోరారు. నిధులు మంజూరు చేయించే బాధ్యత నాదేనని చైర్మన్ తెలిపారు.
గత ఆరు నెలలుగా డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో అలుపెరుగని కృషితో నిరంతరం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయించుటలో సఫలీకృతులు అవుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ శ్రీ బాలకిష్టా రెడ్డి గారికి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘంప్రత్యేకకృతజ్ఞతాభినందనలు తెలియజేసింది.

# ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి :-జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(మే.13) జనసముద్రం న్యూస్**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను 56 స్వీకరించారు.అందులో కొన్ని ఇలా ఉన్నాయి.
గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన కందాల శాంతమ్మ దరఖాస్తు అందిస్తూ భర్త కృష్ణా రెడ్డి మృతి చెందారని,వికలాంగురాలు అయినందున 4ఎకరాల 32 కుంటల భూమి తనకు తెలియకుండా ఇద్దరు కొడుకులు వాళ్ళ పేర్లపై మార్చుకున్నారని, ఇల్లు కూడా విక్రయించుకున్నారని,తనను చూడడం లేదని తన భూమి తనకు ఇప్పించాలని కోరారు.
భువనగిరి మండలం గౌస్ నగర్ కు చెందిన సి.హెచ్.మల్లారెడ్డి తన దరఖాస్తును అందిస్తూ సర్వే నెంబరు 144,147లలో 17 ఎకరాల 26 గుంటల భూమి ఉందని ప్రక్కనే 148 సర్వేనెంబర్ లోని పల్లెర్ల మైసయ్య,యాదమ్మ,జంగం వెంకమ్మ, కందుకూరి జయమ్మ,వెల్వెర్తి పోచమ్మ,నల్లెర్ల చంద్రయ్య లు తన భూమిని ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
భువనగిరి మండలం ఎల్బీనగర్ కు చెందిన బాలమణి తన భర్త చనిపోయాడని రేషన్ కార్డులో తన కొడుకు పేరు చేర్చాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా హనుమపురం కు చెందిన ఎర్రబోయిన ఆండాలుభర్త పెద్ద నరసింహ పింఛన్ రావడంలేదని





కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నామని దరఖాస్తు అందించారు.మోత్కూరు మండలం పొడిచెడు గ్రామానికి చెందిన మార్వాక స్వామి తనకు వారసత్వంగా వచ్చిన ఎకరం పావు భూమి ధరణిలో ఇతరుల పేరుపై నమోదయిందని తన పేరుపై చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ,జిల్లా పంచాయతీ శాఖ,సర్వే ల్యాండ్స్ ,హౌసింగ్,ఆర్.టి.సి,లేబర్,విద్యశాఖ,ఇంటర్మీడియట్ ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు.
అనంతరంజిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారుల ను ప్రోత్సహించాలని,ఇండ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం మీ తదుపరి కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని,ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని,రాజీవ్ యువ వికాస్ పథకం కింద 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు రుణాలు పొందేందుకు అవకాశం ఉన్నందున అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంక్ అధికారులను ఒప్పించాలన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి,జెడ్పీ సీఈఓ శోభా రాణి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా హౌసింగ్ బోర్డ్ కాలనీ స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్





**జనసముద్రం న్యూస్,యాదాద్రి భువనగిరి జిల్లా,మే.13:**
భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల గతంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు పోయినందున గత వారంలో అనుకోకుండా అతివేగంతో ఒక చిన్నారి ప్రాణం బలి కావడం దురదృష్టకరం ఇట్టి సందర్భంగా వార్డు ప్రజలందరీ విజ్ఞప్తి మేరకు ప్రమాదాల నివారణకై హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత భువనగిరి మున్సిపల్ కమిషనర్ దృష్టికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తీసుకువెళ్లగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీ రామలింగం ఈరోజు సోమవారం హౌసింగ్ బోర్డు కాలనీ లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసిన వాటిని తాజా మాజీ కౌన్సిలర్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కాలనీ సీనియర్ సిటిజెన్లతో కలిసి పరిశీలించడం జరిగింది
ఈసందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీలో ముఖ్యంగా చిన్న పిల్లల తల్లిదండ్రులు ఎండాకాలం దుష్ట పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో రోడ్లపైకి పిల్లలను వెళ్ళనివ్వకుండా సాయంత్రం వేళలో వార్డులోని ఉన్న పార్కులలో, ఓపెన్ జిమ్ గ్రౌండ్, చిల్డ్రన్ పార్కులో పిల్లలను ఆడించాలని వార్డు ప్రజలను కోరడం జరిగింది అలాగే కాలనీలో అదనంగా 10 సీసీ కెమెరాల మరియు సిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఇట్టి పనులను చేయించాలని వార్డు ప్రజలు కోరడం జరిగింది.
ఈకార్యక్రమంలో మాజీ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ 10వ వార్డు అధ్యక్షులు అమానాతుల్ల సీనియర్ సిటిజెన్లు జిట్టా యాదిరెడ్డి భూపాల్ రెడ్డి సైదుల్ రెడ్డి మిత్తింటి నారాయణ దేవరంగుల కవిత రిటైర్డ్ ఎస్సై చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ పిన్నింటి బలరాం రెడ్డి సర్వేశ్వరం ధరణికోట రామ్మోహన్ ఆరాల శేఖర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ముదిగొండ మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిషన్ భగీరథ నీటికి రెండు రోజుల పాటు అంతరాయం

## ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి

**జనసముద్రం ప్రతినిధి తాండూర్ (మే13)**
తాండూర్,పెద్దేముల్,బషీరాబాద్,యాలాల మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలు మరియు తాండూరు మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేయునది ఏమనగా పరిగి WTP దగ్గరలోని రాఘవపూర్ వద్ద గేట్ వాల్ రిపేర్ కారణంగా రెండు రోజులు అనగా మంగళవారం సాయంత్రం వరకు త్రాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.అనీ మిషన్ భగీరథ తాండూరు సబ్-డివిజన్ అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.
ఈకారణంగా ప్రజలు త్రాగునీరును పొదుపుగా వాడకుంటు సహకరించగలరని తెలియజేసారు.




# కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.13)జనసముద్రం న్యూస్**
తూంకుంట్ల మున్సిపాలిటీ శామీర్ పేట్ లోని కట్ట మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే ఆలయ అర్చకులు ఆయనను ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# వలస కార్మికుల తోటి నష్టపోతున్న స్థిర కార్మికులు

**- ఎలాంటి లేబర్ కార్డు లేకుండా తక్కువ వెత్తనంతో పనిచేయడం వలన భారీగా నష్టపోతున్న గ్రామ పట్టణ దినసరి కార్మికులు**

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 13:**
ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ జన్నారం ఉట్నూర్ కడెం ప్రధాన పట్టణాలైనటువంటి గ్రామాలలో బీహార్ యూపీ మహారాష్ట్ర చతిస్గడ్ రాజస్థాన్ రాష్ట్రాల నుండి వలసగా బతుకుదెరువు కోసం వచ్చి ఇక్కడ తక్కువ వేతనంతో పనిచేయడం వలన ఇక్కడే ఉండి దినసరి కూలి పై ఆధారపడి పని చేసుకునే కార్మికులకు వారి పనులకు అడ్డువస్తున్నారంటూ పట్టణాల స్థిర కార్మికులు వాపోతున్నారు
ఇక్కడే ఉండి పనిచేసుకుంటున్న కార్మికులు మగవారికి దినసరి కూలీ 5 నుండి 800 వరకు కూలి పని రాగా వలస కార్మికులు ఆ పనిని ఎలాంటి లేబర్ కార్డు లేకుండా మూడు నుంచి నాలుగు వందల వరకు పని చేయడంతో యజమానుదారులు వారికే మద్దతు తెలపడం జరుగుతుంది దీని వలన దినసరిగా కూలీ పనులు చేసుకునే కార్మికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
ఒకప్పుడు చేతినిండా పని ఉండే కార్పొరేటర్ వర్గానికి,



ప్లంబింగ్ వర్గానికి ,మేస్త్రి వర్గానికి, బ్రిక్స్ వర్గానికి వివిధ రకాలకు చెందిన పనులు చేసుకునే దినసరి కార్మికులు యజమానుదారులు తక్కువ వేత్తనం ఇస్తాం పనికి రండి లేకుంటే రాకండి అని కరాకండిగా చెప్పడంతో పల్లెల్లోని పట్టణాల్లోని దినసరి కార్మికులు వలస కార్మికుల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బయట రాష్ట్రాల నుండి వచ్చే వలస కూలీలకు లేబర్ కార్డులు ఉండేలా చూసి దినసరి వేతనం సరైన కూలీవేత్తనంతో ఏర్పాటు చేసిస్థిర కూలీల పనులను ఇబ్బంది పెట్టకుండా ఉండేలా చూడాలి అంటూ దినసరి కార్మికులు కోరుకుంటున్నారు.

# శాంతి కమిటీ సమావేశం నిర్వహణ.

## సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు.



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 మే**
తేదీ: 12-5- 2025 రోజున జమ్మికుంట (టౌన్) సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన వరంగంటి రవి శాంతి కమిటీ మీటింగ్ నిర్వహించినారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న సంఘటనలకు సంబంధించి కుల, మతాలకి అతీతంగా అందరూ దేశ రక్షణకై కట్టుబడి ఉండాలని సూచించారు. మరియు ఎలాంటి ప్రోద్బలాలకి గురవ్వకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు అని మరియు వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దు అని తదితర విషయాలపై అవగాహన కల్పించినారు.
ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లిం మరియు యువతతో పాటుగా జమ్మికుంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాండుర్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

## వినియోగదారులు అధికారులకు సహకరించాలి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే13)**
(మంగళవారం) నాడు 13.05.2025 ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 33/11 కే వి విద్యుత్ సబ్‌స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా తాండూర్ పట్టణ ఫీడర్ లో మరమ్మతులు మరియు చెట్లు కటింగ్ పనులు ఉన్నందున తాండూరు మున్సిపాలిటీ లో అన్ని ఏరియాస్ లో విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరుతూ భానుప్రసాద్ DE/OP ఒక ప్రకటనలో తేలిపారు.
కావున వినియోగదారులు ఇట్టి సమస్యను గమనించి విద్యుత్ అధికారులకు సహకరించగలరు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)మే13:**
పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకం అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. లక్ష్మీ జ్ఞానసరస్వతి లలితాదేవిలకు వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహించివచ్చినభక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన పల్లకి సేవలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి పల్లకి మోస్తూ ఆనంద పరవశంలో మునిగి తేలారు అనంతరం చొప్పదండి పట్టణానికి చెందిన పోలీస్ రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లత అన్న ప్రసాద వితరణ చేశారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజా కార్యక్రమాలనునిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు

# పిడిఎఫ్ బియ్యం పంపిణీ విషయంలో శ్రద్ధగా పనిచేస్తున్నా

- నా పై కక్షపూర్వతమైన ఆరోపణలు సరికావు..
- పరువు నష్ట ధావా కైనా నిను సిద్ధం..కొడపాక డీలర్ దాట్ల వసంత..



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 13:**
వీణవంక మండలం కొండపాక గ్రామంలో పిడిఎఫ్ బియ్యం 1 తారీఖు నుండి 15వ తారీకు వరకు ప్రతి నెల రెగ్యులర్గా గ్రామ ప్రజలకు అందిస్తున్న అని డీలర్ వసంత పత్రిక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
పక్కన ఉన్న గ్రామాలన్నీ, బియ్యం పంపిణీ చేసిన చేయకపోయినా కొండపాక గ్రామంలో ప్రతిసారి అందుబాటులో ఉంటూ బియ్యం అందజేసే కార్యక్రమంలో, కొండపాక గ్రామం ముందుంటుంది అన్నారు. 8 వ తేదీనాడు పిడిఎఫ్ బియ్యం కొండపాకలో దిగుమతి అయిందని తెలియజేశారు, ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు బియ్యం పంపిణీ చేశానని అన్నారు, అలాగే రేపటి రోజున మా బంధువుల పెళ్లి ఉన్నందున ఉండలేకపోతున్నాఅని గ్రామస్తులకు తెలియజేసినది. కూడా చెప్పారు.
నిన్నటి రోజున మా సొంత కుటుంబంలో మా బంధువుల మ్యారేజ్ ఒకటి ఉంటే, ఆ మ్యారేజ్ కి వెళ్లి రావడం జరిగింది,అన్నారు. మళ్లీ 11 5 25న పొద్దున నుండి సాయంత్రం వరకు పిడిఎఫ్ బియ్యం అందించడం జరిగింది, అని మాట్లాడారు. ఒంటరి మహిళను అని చూడకుండా, కొంతమంది కావలసుకొని, నామీద అసత్యపు ప్రచారాలు చేస్తూ, ఆందోళనలోపు గురి చేస్తున్నారన్నారు. పిడిఎఫ్ బియ్యం మాకున్న సర్క్యులర్ ప్రకారం పోయవలసిన తేదీల్లో పంపిణీ చేయడం మా బాధ్యతగా, ప్రతి నెల అందిస్తున్నాం,అని వివరించారు. మొత్తం పంపిణీ లిస్ట్ కూడా ఇవ్వడం జరుగుతుంది, మీడియా ద్వారా అని మాట్లాడారు.గతంలో గాని, ఇప్పుడు గాని ,ఎవరు ఎలాంటి ఇబ్బంది పడలేదని, కొంతమంది మాత్రమే నామీద కక్షపూరితమైన, విషపు అసత్యపు ఆరోపణలు చేయడం జరుగుతుంది అని ఇది సరికాదని, హెచ్చరించారు. .నా మీద అసత్యపు ఆరోపణలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకునే విధంగా, వారిపై పరువు నష్ట ధావా కైనా వెళ్తానని ఒక్క ప్రకటన లో డీలర్ వసంత తెలియజేశారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిందే

- ఇంకా ఎన్నాళ్లు అక్రమ కేసులు
- ఉక్కు పరిశ్రమ ప్రారంభించేంతవరకు కేంద్రంపై పోరాటం ఆగదు
- కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి
- ఉక్కు పరిశ్రమ ఉద్యమ కేసులో భాగంగా కోర్టుకు హాజరైన నేతలు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 13:**
మహబూబాబాద్ జిల్లా కోర్టుకు బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపనకు నాడు జరిగిన ఉద్యమం కేసులో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి కాంగ్రెస్ నాయకుడు రామరాజు శంతన్, గుంజే హనుమంతు మిరియాల మల్లికార్జున్ లు కోర్టుకు హాజరైనారు.
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2014 విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించలేదు అన్నారు పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారని అన్నారు బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వలన మానుకోట జిల్లా నిరుద్యోగులకు సుమారు పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారన్నారు విభజన హక్కులను రాబట్టడంలో రాష్ట్ర బిజెపి నేతలు విఫలమయ్యారన్నారు నాడీ ఉద్యమంలో భాగంగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు
అక్రమకేసులువెంటనేఎత్తివేయాలన్నారు నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

# వీర జవాన్ తిక్క సందీప్ కుటుంబసభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

- ప్రభుత్వం నుండి సందీప్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.13) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ కి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ దళిత బిడ్డ తిక్క సందీప్,చత్తీస్ గడ్ నక్సలైట్లు పేల్చిన మందు పాత్రకు బలై వీరమరణం పొందిన సందర్భంగాఆదివారంరోజునవారికుటుంబసభ్యులని పరామర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,మున్సిపాలిటీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లా లంక పల్లి అటవీ ప్రాంతంలో కుంబింగ్నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు పెల్చిన ల్యాండ్ మైన్ పేలి తిక్క సందీప్ చనిపోవడంచాలా బాధాకరం అని వారి కుటుంబన్ని పరామర్శించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి అతనికి అతని కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,తెలుపుతూ అతనికి కోటి రూపాయలు, అదేవిధంగా 300 గజాల ఇంటి స్థలం,మరియి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని అవి సకాలంలో అందేలా కృషి చేస్తామని తెలిపారు.అతని ఆత్మకి శాంతి కలగాలని ఆ బాగావంతుడిని ప్రార్ధిస్తూ వారి కుటుంబానికి అన్నివిధాలా ప్రభుత్వం ద్వారా సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్,నాయకులు ఖయ్యూం, అవుశాపూర్మల్లేష్యాదవ్,కడుపొల్లరాజు,సుధాకర్, సేవాలాల్ నాయకుడు బాబు,పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు,వివిధపార్టీనాయకులు కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు జిల్లా ఆస్పత్రి సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

## నేడు వికారాబాద్ జిల్లాలో పర్యటించిన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూర్ (మే13)**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రములో ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అఫ్ గ్రేడ్ అవ్వడం అక్కడ ఉన్న పీహెచ్సీ సెంటర్ ను బషీరాబాద్ మండలంలోని నవల్గా గ్రామంలో లేదా ఇతర గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అలాగే తాండూరు జిల్లా ఆస్పత్రికి ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుండటంతో ప్రజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రెండు నూతన అంబులెన్స్ లు మంజూరు చేయాలని కోరారు.అదే విధంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోనే పెద్ద హాస్పిటల్ అయిన తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసియు ఏర్పాటు చేయడం తో పాటు అదనంగా నాలుగు డయాలసిస్ బెడ్స్ తో పాటు హాస్పిటల్ కు ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.
మరియు పెద్దేముల్ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రి గారు స్పందిస్తూ ఐసియు అదనపుడయాలసిస్బెడ్స్ తక్షణమే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని సంబంధిత హెల్త్ సెక్రటరీ అజయ్ కుమార్ ఆదేశిస్తూ,
త్వరలోనే అన్ని సమస్యలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరిస్తామనిఎమ్మెల్యేకిహామీఇచ్చినమంత్రివర్యులు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్ పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,కలెక్టర్ ప్రతీక్ జైన్,పరిగి ఎమ్మెల్యే హరిశ్వర్ రెడ్డి,మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీలు బ్యాట్ ల పంపిణీ



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండిలో ప్రతి సంవత్సరం నిర్వహించే చొప్పదండి ప్రీమియర్ లీగ్ 4వ సీజన్ సందర్భంగా పట్టణంలోని 4వ వార్డ్ టీమ్ సభ్యులకు టీషర్ట్స్ మరియు బ్యాట్స్ స్పాన్సర్ చేయడం జరిగిందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంత్సరాలుగా వేసవి సెలవుల్లో సిపిఎల్ ప్రారంభించి పట్టణ ప్రజలకు, క్రీడాకారులకు క్రికెట్ అభిమానులకు మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్న నిర్వాహకులను అభినందించడం జరిగింది. ప్రారంభమైన మూడు సీజన్లకు గాను రెండు సీజన్లలో కప్ మేము కౌన్సిలర్ గా ఉన్న 4వ వార్డ్ కే రావడం సంతోషంగా ఉందని, ఈ సీజన్ లో కూడా క్రీడాకారులు బాగా రాణించి మరోసారి కప్ సాధించాలని వారిని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మంచికట్ల మల్లేష్, తాడూరి రామకృష్ణ, కోటగిరి ప్రశాంత్ నిర్వహకులు మరిమడ్ల రాజిరెడ్డి, రొడ్డవెని తిరుపతి, మరిమడ్ల మహిపాల్, పిట్టల సందీప్ మరియు 4వ వార్డ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముజీబ్ ఖా న్ కు మారుడు సమీర్ ఖాన్ జన్మదిన వేడుకలు



**(జనసముద్రం న్యూస్ పెడన )మే13:**
పెడన పట్టణ వైస్సార్సీపీ ఉపాధ్యక్షులు కోడూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈరోజు పెడన పట్టణ ప్రముఖ వైస్సార్సీపీ లీడర్ ముజీబ్ ఖాన్ కుమారుడు సమీర్ ఖాన్ జన్మదిన ఘనంగాఘనంగా జరిగాయి.
వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచారు. అనంతరం కోడూరి శ్రీను మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ముఖ్య అనుచరులుగా ఈ ఖాన్ వర్గీయులు ఉండేవారని, కీర్తిశేషులు ముజీబ్ ఖాన్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెడన పాదయాత్ర సమయంలో యూత్ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్గా ఉండి , ఎంతోమంది నిరుపేదలకు ఈరోజు రాజీవ్ కాలనీ అని పిలువబడే కాలనీకి, ముఖ్య అనుచరులుగా ఉండి దగ్గర ఉండి ఆ బిల్డింగులు ఏర్పాటు చేయడం జరిగిందని కోడూరు శ్రీనివాసరావు కొనియాడారు.

# నెహ్రూ నగర్ 2వ వార్డ్ లో చెడిపోయిన బోరింగ్ కు 24 గంటల్లో రిపేర్ చేయించిన మున్సిపల్ చైర్మన్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 13:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ 2 వార్డ్ లోని బోరింగ్ చెడిపోయింది. ఆ వార్డు ప్రజల కోరిక మేరకు నూతన మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ 24 గంటల్లో రిపేర్ చేయించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. దీంతో ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాలేష్ కు సేవా భూషణ్ అవార్డు అందజేత



**జనసముద్రంన్యూస్, మే 13, పల్నాడు జిల్లా.**
తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ లోని కౌతా పరిపూర్ణానంద కళావేదిక నందు దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు పెద్దిటి పాలేష్ కు సేవా భూషణ్ అవార్డు ను రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదగా ప్రధానం చేయడం జరిగింది. పల్నాడు జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా దళిత గిరిజన వర్గాలకు పాలేష్ చేసిన సేవలను గుర్తించి ఆ వర్గాలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించినందుకు గాను పాలేష్ కు అవార్డును అందించడం జరిగిందని జాతీయ తెలుగు కళా రత్నాలు సేవా సంస్థ సీఈవో డాక్టర్ యు వి రత్నం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పలనాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు గార్లపాటి దాసు, బంక శ్రీనివాసరావు, యాసారపు బాబు, సత్తనపల్లి డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వేల్పుల అఖిల్, గురజాల డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాయి నూతల సురేష్, దళిత నాయకురాలు నన్నెపాగ ప్రశాంతి పాల్గొన్నారు.
ఈసందర్భంగా పాలేష్ను జిల్లాలోనిపలువురు ప్రముఖులు అభినందించారు.

# ఆంధ్ర భూమి మాజీ విలేకరి స్వర్గీయ గోలి బ్రహ్మం భార్య కు ఆర్థిక సహాయంరూ. 43000/-లు అందజేసిన పాత్రికేయులు.



**జనసముద్రం న్యూస్, దుర్గి, మే 13.**
ఆంధ్ర భూమి మాజీ విలేకరి, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామస్థుడైన స్వర్గీయ గోలి బ్రహ్మం ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. సోమవారం ఆయన పెద్ద ఖర్మ సందర్భంగా పాత్రికేయులు సహృదయంతో ఆర్థిక సహాయం గా తమ వంతు వసూల్ చేసిన రూ. 43000/-లను ఏ.పి.యు.డబ్ల్యూ.జే యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యా ధరణి మురళీ మరియు దుర్గి మండల పాత్రికేయుల చేతుల మీదగా ఆయన భార్యకు అందజేశారు. పాత్రికేయులు మాజీ ఆంధ్ర భూమి విలేకరి గోలి వీరబ్రహ్మం కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల, దుర్గి మండల విలేకరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram